# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 17, సెప్టెంబర్ 2025 16 పేజీలు






హన్మకొండ బ్యూరో ప్రభాతవార్త : వరంగల్ కాంగ్రెస్ రాజకీయం ఒక్కసారి తారు మారు అయ్యింది.మంత్రుల మార్పుతో ఒక్కసారి వరంగల్ రాజకీయాల వైపు అందరి ద్రుష్టి మళ్ళింది. అస్సలు ఏమి జరుగుతుంది అని రాజకీయ నాయకుల మధ్య చర్చ ప్రారంభం అయ్యింది.మొదటి నుండి కొండా మురళీ, సురేఖ వర్సెస్ నాయిని రాజేందర్ రెడ్డి మధ్య పచ్చ గడ్డి వేస్తె భగ్గు మంటుంది.జిల్లా మంత్రిగా కొండా సురేఖ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తల దుర్చడం నాయినికి నచ్చడం లేదు.

ఇద్దరి మధ్య వైరుధ్యాలే కారణం

పొంగులేటి హన్మకొండకు కొండా వరంగల్‌కు




# కొండాకు చెక్ పెట్టిన నాయిని...

2లో

నేటీ ప్రజా పాలన దినోత్సవంతోనే మార్పు...

## మిల్లర్ల మాయ



మొండి బకాయిలు

ప్రభుత్వ ఖజానాకు గండి

జిల్లాలో మిల్లర్స్ రూ.12.75 కోట్లు బకాయిలు

సీఎంఆర్‌కు చేరని 33,363 క్వింటాళ్ల బియ్యం

మిల్లర్స్‌తో జిల్లా స్థాయి అధికారి మిలాఖత్..?

భూపాలపల్లి, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రైస్ మిల్లర్‌లు అధికారుల అండదండలతో ప్రభుత్వం ఇచ్చిన ధాన్యంను కాజేసి ప్రభుత్వానికి భారీగా బకాయి పడ్డారు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన కస్టమ్స్‌మిల్లింగ్ రైస్ నిర్ణిత గడువు లోపు ఇవ్వక పోగా 2022 నుండి రూ. 12.76 కోట్లు బకాయి పడినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుండి వచ్చిన ధాన్యంను బహిరంగ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుని, కోట్లాది రూపాయలు బకాయి పడినా సంబందిత శాఖ అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం వారి అలసత్వంకు నిదర్శనంగా మారింది. పలుమార్లు బకాయి పడిన కోట్లాది రూపాయలను చెల్లించాలని సదరు శాఖ నోటీసులు జారీ చేసినా మిల్లర్లు పెడచెవిన పెడుతున్నారు.

2లో

## బియ్యానికే పరిమితమవుతున్న చౌక దుకాణాలు

### బోర్డుపై వెక్కిరిస్తున్న నిత్యావసర సరుకులు

పరకాల ప్రభాత వార్త : తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి ప్రతినెల 9 రకాల రేషన్ సర్కిల్ ఇస్తామని చెబుతున్న ఆచరణలో మాత్రం పెట్టడం లేదు. డీలర్ షాపుల ముందు 9 నుండి 10 రకాల రేషన్ సరుకుల పేర్ల తో బోర్డు మాత్రం ఏర్పాటు చేశారు. కానీ ఆ సరుకుల జాడలేదు. ప్రతి నెల రేషన్ కార్డుదారులకు బియ్యం ఇస్తూ రేషన్ డీలర్లుచేతులు దులుపు కుంటున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిరుపేద రేషన్ కార్డు ద్వారా నిత్యవసర సరుకులు అందించి కపోవడంతో నిరుపేదలు బయట కిరాణా మార్కెట్లో అధిక ధరలకు సరుకులు కొనుగోలు చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్నామని రేషన్ కార్డుదారులు పేర్కొంటున్నారు.



2లో





## మేడారంలో స్వచ్ఛతపై స్పష్టత ఏది...?

- కాలుష్యపు కోరల్లో పచ్చని వనాలు
- పారిశుద్ధ్యనికి కోట్ల రూపాయల నిధులు
- పంచాయతీ అధికారుల పనితనానికి చెదలు
- ప్లాస్టిక్,గాజు సీసాలతో కూడిన వ్యర్థాల గుట్టలు
- పచ్చని వనాల సాక్షిగా వ్యర్థాలపై కప్పిన మట్టి కుప్పలు
- పంచాయతీ అధికారుల అక్రమాలకు సజీవ సాక్షాలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

ప్రకృతిలో మమేకమైన వనదేవతల పరిసరాలు వ్యర్థాల గుట్టలుగా మారుతు న్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత నుండి మేడారం మహా జాతర మరింత ప్రసిద్ధిగాంచింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు జాతరకు వెచ్చించిన వ్యయం వందల కోట్ల దాటుతోంది. రెండేళ్లకోసారి అత్యంత ఘనంగా నిర్వహించే ఈ మహా జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తోంది.ఈ జాతర నిర్వహణలో పారిశుధ్య పరంగా ప్రముఖ పాత్ర పోషించే పంచాయతీ శాఖకి నిధులు కూడా అధికంగానే ఉంటున్నాయి. పారిశుద్ధ్యనికి వెచ్చించా ల్సి న ఈ నిధులపై గడచిన కొన్ని సంవత్స రాలుగా పంచాయతీ అధికారులు దిగమింగుతున్నారనే ఆరోపణలు బహిరంగంగానే ఉన్నాయి.

2లో

# మేడారంలో స్వచ్ఛతపై స్పష్టత ఏది...?

కాలుష్యపు కోరల్లో పచ్చని వనాలు.

పారిశుద్ధ్యనికి కోట్ల రూపాయల నిధులు..

పంచాయతీ అధికారుల పనితనానికి చెదలు.

ప్లాస్టిక్,గాజు సీసాలతో కూడిన వ్యర్థాల గుట్టలు.


పచ్చని వనాల సాక్షి గా వ్యర్థాలపై కప్పిన మట్టి కుప్పలు.

పంచాయతీ అధికారుల అక్రమాలకు సజీవ సాక్షాలు.

కలుషితమవుతున్న పరిసరాలపై పర్యావరణవేత్తల పెదవి విరుపు..

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

ప్రకృతిలో మమేకమైన వనదేవతల పరిసరాలు వ్యర్థాల గుట్టలుగా మారుతున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత నుండి మేడారం మహా జాతర మరింత ప్రసిద్ధిగాంచింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు జాతరకు వెచ్చించిన వ్యయం వందల కోట్ల దాటుతోంది. రెండేళ్లకోసారి అత్యంత ఘనంగా నిర్వహించే ఈ మహా జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తోంది.ఈ జాతర నిర్వహణలో పారిశుధ్యపరంగా ప్రముఖ పాత్ర పోషించే పంచాయతీ శాఖకి నిధులు కూడా అధికంగానే ఉంటున్నాయి. పారిశుద్ధ్యనికి వెచ్చించా ల్సిన ఈ నిధులపై గడచిన కొన్ని సంవత్స రాలుగా పంచాయతీ అధికారులు దిగమింగుతున్నారనే ఆరోపణలు బహిరంగంగానే ఉన్నాయి. పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన నిధులు దిగమింగి పూర్తిస్థాయిలో పారిశుద్ధ నిర్వహణ చేపట్టకుండా ప్లాస్టిక్, గాజు సీసాలతో కూడిన వ్యర్థాల గుట్టల పై కప్పిన మట్టి కుప్పలు పంచాయతీ అధికారుల అక్రమాలకు సజీవ సాక్షాలుగా




నేటికి నిలిచే ఉన్నాయి.ప్లాస్టిక్,గాజు సీసాలతో కూడిన వ్యర్థాల గుట్టలు. మేడారం పరిసర ప్రాంతాల నుండి సేకరించిన వ్యర్థాలలో పర్యావం´ణానికి హాని కలిగించే ప్లాస్టిక్,గాజు, ఇనుము వంటి వ్యర్థాలను వేరుచేసి భూమిలో కుళ్లిపోయే వ్యర్థాలను మాత్రమే స్థానికంగా అధికారికంగా గుర్తించిన ప్రదేశాలలో పూడ్చి పెట్టాలి.కానీ ఇందుకు విరుద్ధంగామేడారం పరిసర ప్రాంతాలను అధికారికంగా గుడ్డేలుగులగుట్ట,ఆర్టీసీ బస్టాండ్ వెనుక కొంగుల మడుగు,ఊరటం పరిసర ప్రాంతాలలో గడచిన పది సంవత్స రాలుగా వేల టన్నుల ప్లాస్టిక్,గాజు వ్యర్థాలు బహిరంగం గానే జిల్లా పంచాయతీ అధికారుల సమక్షంలో భూమిలో పాతి పెడుతున్నారు. అధికారుల ఈ దుశ్చర్య వలన సమీప ప్రాంతంలోని నీటి వనరులు రానున్న రోజుల్లో కాలుష్యపు కోరల్లో చిక్కనున్నాయి.కలుషితమవుతున్న పరిసరాలపై పర్యావరణవేత్తల పెదవి విరుస్తున్నారు.ప్రభుత్వం కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తున్నా... క్షేత్రస్థాయిలో పారిశుద్ధ నిర్వహణను చివరి ఘట్టంలో వ్యర్థాలను మట్టిలో కప్పి పట్టిపర్యావరణకి చేటు చేస్తున్న పంచాయతీ అధికారుల తీరుపై ప్రకృతి ప్రేమికులు ఒకింత ఆగ్రహంగానే ఉన్నారు.

# మొండి బకాయిలు....

ప్రభుత్వ ఖజానాకు గండి.....

జిల్లాలో మిల్లర్స్ రూ.12.75 కోట్లు బకాయిలు

సీఎంఆర్‌కు చేరని 33,363 క్వింటాళ్ల బియ్యం

మిల్లర్స్‌తో జిల్లా స్థాయి అధికారి మిలాఖత్..?

**భూపాలపల్లి, ప్రభాతవార్త** : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రైస్ మిల్లర్‌లు అధికారుల అండదండలతో ప్రభుత్వం ఇచ్చిన ధాన్యంను కాజేసి ప్రభుత్వానికి భారీగా బకాయి పడ్డారు. ప్రభుత్వానికి అప్పగించాల్సిన కస్టమ్స్ మిల్లింగ్ రైస్ నిర్ణిత గడువు లోపు ఇవ్వక పోగా 2022 నుండి రూ. 12.76 కోట్లు బకాయి పడినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం నుండి వచ్చిన ధాన్యంను బహిరంగ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుని, కోట్లాది రూపాయలు బకాయి పడినా సంబందిత శాఖ అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం వారి అలసత్వంకు నిదర్శనంగా మారింది. పలుమార్లు బకాయి పడిన కోట్లాది రూపాయలను చెల్లించాలని సదరు శాఖ నోటీసులు జారీ చేసినా మిల్లర్లు పెడచెవిన పెడుతున్నారు. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండలం సువర్ణలక్ష్మి మిల్లు ఫెనాల్టితో కలిపి రూ. 1.26 కోట్లు, కాటారం మండలం శ్రీఆర్స్ మిల్ రూ. 3 కోట్లు, రేగోండ మండలం భాగర్థిపేటకు చెందిన దుర్గభవానీ మిల్లు రూ.8.50 కోట్లు బకాయి పడ్డారు. బకాయి పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసినప్పటికి చెల్లింపు మాత్రం చేయటం లేదంటే ఎంత మొండిగా వ్యవహరిస్తున్నారనే విషయం విధితం అవుతుంది.

**బియ్యం తిరిగి ఇవ్వటంలో అలసత్వం..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న 31 రైస్ మిల్లులకు గత ఏడాది వర్షాకాలంలో 104,209 టన్నుల ధాన్యంను కేటాయించారు. అందులో 69,820 టన్నుల బియ్యం సీఎంఆర్‌కు ఇవ్వాల్సి ఉండగా అందులో 62,540 టన్నులు మాత్రమే ఇవ్వటం జరిగింది. మిగతా 1862 టన్నుల సీఎంఆర్ రైస్ నేటి వరకు ఇవ్వలేదు. యాసంగిలో 24 మిల్లులకు 85,654 టన్నులు ఇవ్వగా అందులో 58,245 టన్నుల బియ్యం అందజేయాల్సి ఉండగా 24,882 టన్నుల బియ్యంను ఇచ్చి చేతులు దులుపు కోగా ఇంకా



33,363 టన్నుల బియ్యంను నేటి వరకు వారి వద్దనే ఉంచుకున్నారు. గడువు సమీపిస్తుండటంతో ఇటీవల పౌరసరఫరాల శాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. రేగోండ మండలం లక్ష్మి బిన్ని రైస్‌మిల్, గణపురం మండలం జానకిరామ రైస్‌మిల్, కొండాపూర్ లక్ష్మినర్సి ంహా రైస్‌మిల్, మల్హార్ మండలం దుబ్బగట్టు వెంకటేశ్వర రైస్‌మిల్‌ల నుండి గత ఏడాది వర్షాకాలంకు సంబందించిన 2552 మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉందని అధికారులు గుర్తించారు. తనిఖీలో భాగంగా లింగాల లక్ష్మి బిన్ని రైస్‌మిల్‌లో 15 వేల బస్తాల ధాన్యం, కొండాపూర్ లక్ష్మినర్సి ంహా రైస్‌మిల్‌లో 12 వేల బస్తాల ధాన్యం మాయం అయినట్లు గుర్తించారు. నిర్ణిత సమయంలో మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉండగా బియ్యం లేకపోగా ఉన్న బియ్యంలో నూకలు, ఇతర రేషన్ బియ్యంను కలిపి మేనేజ్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు జిల్లా పౌరసరఫరాల శాఖకు చెందిన అధికారులు సహకారం అందిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొంత మంది రైస్‌మిల్లర్‌లు సీఎంఆర్ రైస్‌ను గోదాంలకు చేరవేయాల్సి ఉండగా యధేచ్ఛగా ధాన్యంను అమ్ముకొని, రేషన్ బియ్యంను రిసైక్లింగ్ చేసి పంపే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రైస్‌మిల్లర్‌లు అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వం ఇచ్చే ధాన్యంను అమ్ముకుంటూ కోట్లాది రూపాయలను బకాయి పడినా సకాలంలో బియ్యంను గోదాంలకు పంపకున్నా ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారుల విషయంలో ఉన్నత స్థాయి అధికారులు విచారణ జరిపే తప్ప అసలు నిజాలు బయటపడే అవకాశాలు కనబడటం లేదు. ఇదిలా ఉండగా ఈ విషయంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాములును వివరణ కోసం ప్రయత్నం చేయగా ఫోన్ లిఫ్ట్ చేయటం లేదు.

## బియ్యానికే పరిమితమవుతున్న

# చౌక దుకాణాలు

బోర్డుపై వెక్కిరిస్తున్న నిత్యావసర సరుకులు

**పరకాల ప్రభాత వార్త :** తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి ప్రతినెల 9 రకాల రేషన్ సర్కిల్ ఇస్తామని చెబుతున్న ఆచరణలో మాత్రం పెట్టడం లేదు. డీలర్ షాపుల ముందు 9 నుండి 10 రకాల రేషన్ సరుకుల పేర్లతో బోర్డు మాత్రం ఏర్పాటు చేశారు. కానీ ఆ సరుకుల జాడలేదు. ప్రతి నెల రేషన్ కార్డుదారులకు బియ్యం ఇస్తూ రేషన్ డీలర్లుచేతులు దులుపు కుంటున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిరుపేద రేషన్ కార్డు ద్వారా నిత్యవసర సరుకులు అందించి కపోవడంతో నిరుపేదలు బయట కిరాణా మార్కెట్లో అధిక ధరలకు సరుకులు కొనుగోలు చేసుకుంటూ ఇబ్బందులు పడుతున్నామని రేషన్ కార్డుదారులు పేర్కొంటున్నారు. రేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు చక్కెర, వంట నూనె, గోధుమపిండి, చింతపండు, గ్యాస్ నూనె, ఇతరత్రా తొమ్మిది రకాల సరుకులు ఇస్తున్నామని చౌక దుకాణాల బోర్డులలో పేరుకు మాత్రమే చూపిస్తున్నారని రేషన్ కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చౌక దుకాణంలో రేషన్ కార్డుదారులకు కేవలం బియ్యం ఇస్తూ మిగతా సరుకులు ఇవ్వడం లేదని రేషన్ కార్డుదారులు పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు బోర్డులలో చూపించిన తొమ్మిది రకాల సరుకులను సరఫరా చేయాలని నిరుపేదలు ఇబ్బందులు పడకుండా చూడాలని చాలామంది రేషన్ కార్డుదారులు కోరుతున్నారు.బియ్యం ఇస్తే సరేనా సరుకులు ఎలాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిరుపేద రేషన్ కార్డుదారులకు గత తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు ఇచ్చేవారు గత కొన్ని సంవత్స రాలుగా రేషన్ కార్డుదారులకు కేవలం బియ్యం ఇస్తూ మిగతా సరుకులు ఇవ్వకపోవడంతో నిరుపేద రేషన్ కార్డుదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు అధికంగా పెరగడంతో ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వపరంగా నిత్యవసర సరుకులు ఇవ్వడంతో ఎంతో ఉపయోగంగా ఉండేదని చాలామంది రేషన్ కార్డుదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రేషన్ కార్డుదారులకు ఇవ్వాల్సిన తొమ్మిది రకాల నిత్యవసర సరుకులు సరఫరా చేసి ప్రతి నెల ఇవ్వాలని రేషన్ కార్డుదారులు కోరుతున్నారు.

## జిల్లాలో పత్తి సేకరణకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**వరంగల్ బ్యూరో,16 సెప్టెంబర్ , ప్రభాత వార్త**

జిల్లాలో పత్తి సేకరణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తికి క్వింటాల్కు కనీస మద్దతు ధర రూ.8,110గా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ ఖరీఫ్ జిల్లాలో లక్షా 81 వేల 547 ఎకరాల్లో పత్తి సాగైందని,11,85,470 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని తెలిపారు.జిల్లాలోని 4 ఏ ఎం సి లలోని 27 జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో పత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమాణికమని, రైతులందరు తమ బ్యాంక్‌ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం, కపాస్ కిసాన్ ఆప్ లో నమోదు చేసుకునే విధంగా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా తూనికలు కొలతల అధికారి మనోహర్, సీసీఏ, విద్యుత్, రవాణా, పోలీస్ అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండకు చెక్ పెట్టిన నాయిని...

నేటీ ప్రజా పాలన దినోత్సవం తోనే మార్పు...

ఇద్దరి మధ్య వైరుద్యాలే కారణం...

పొంగులేటి హన్మకొండకు... కొండా వరంగల్‌కు...

**హన్మకొండ బ్యూరో ప్రభాతవార్త :** వరంగల్ కాంగ్రెస్ రాజకీయం ఒక్కసారి తారు మారు అయ్యింది.మంత్రుల మార్పుతో ఒక్కసారి వరంగల్ రాజకీయాల వైపు అందరి ద్రుష్టి మళ్ళింది. అస్సలు ఏమి జరుగుతుంది అని రాజకీయ నాయకుల మధ్య చర్చ ప్రారంభం అయ్యింది.మొదటి నుండి కొండా మురళీ, సురేఖ వర్సెస్ నాయిని రాజేందర్ రెడ్డి మధ్య పచ్చ గడ్డి వేస్తె భగ్గుమంటుంది.జిల్లా మంత్రిగా కొండా సురేఖ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో తల దుర్చడం నాయినికి నచ్చడం లేదు.అదే కాకుండా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గెలుపుకు కొండా దంపతులే కారణం అని బహిర్గతంగా అనడం ఆయనకు నచ్చలేదు. భూపాలపల్లి లో గండ్ర సత్యనారాయణ కి మాట, ముట సహాయం చేరినట్టు చెప్పడం అయన కొంత ఇబ్బందికి గురై మనస్సు నోచుకోని బాధ పడ్డట్లు వినికిడి.స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై బాహ టంగా విమర్చించడం అందరికి తెలిసిందే.ఇలా ఎమ్మెల్యే లను టార్గెట్ చేస్తూ కొండా దంపతులు మాట్లాడడం గతంలో చాలా సార్లు జరిగింది.కాంగ్రెస్ పార్టీ ని పట్టుకొని ఉన్న సీనియర్ కాంగ్రెస్ వాది వచ్చిన అవకాశన్ని వినియోగించుకొని ప్రజా పోరులో గెలిచినా నాయిని మంత్రి కొండా సురేఖ, మురళీ అయనపై పెత్తనం చేయడం సహించలేక పోయాడు.ఇటీవల భద్రకాళి దేవస్థానం లో ఇద్దరు సభ్యులను నియమించడం జరిగింది. దీంతో మళ్ళీ ఇద్దరి మధ్య మాటల యుద్ధం ప్రారంభం అయ్యింది. ఒకానొక సందర్బంలో కొండా దంపతులు కావాలా, మేము కావాలా అని కాంగ్రెస్ క్రమశిక్షణ అధ్యక్షులు మల్లు రవి దగ్గర అందరు వాపోయారు. ఇద్దరి మధ్య గొడవ రోజురోజుకు పెరిందే తప్ప తగ్గలేదు.కాంగ్రెస్ అధిష్టానం హైదరాబాద్ కు ఇరువురిని పిలిపించి మాట్లాడి



సమస్య సద్దు మనిపించిన వేడి మీదా నీళ్లు చెల్లి నట్టు అయ్యింది.భద్రకాళి దేవస్థానం సమస్యతో మల్లి మొదలైనది. హన్మకొండ కు పొంగులేటి నేడు హన్మకొండ లో జరిగే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమం లో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ కు బదులు రెవిన్యూ,హోసింగ్ ఇన్ఫర్మేషన్ అండ్ హోసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరు కానున్నారు.గత ప్రభుత్వ కార్యక్రమం లో

## దళితవాడలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

*రఘునాథపల్లి, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*
అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పథంలో ప్రజాప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాదె



మహేందర్‌రెడ్డి, పోకల శివకుమార్‌గుప్తా అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని దళితవాడలో 20లక్షల రూపాయల వ్యయంతో సిసిరోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేస్తుందని అభివృద్ధికోసం ప్రత్యేక ప్రణాళికతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముందుకెళ్తున్నారని అన్నారు. రఘునాథపల్లి మండలంలో నాలుగు కోట్లతో సీసీరోడ్డు పనులు జరుగుతున్నాయని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాష్మియా, సోషల్ మీడియా స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి నీలం యువరాజు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కడారిరవి, గ్రామ ప్రముఖులు కడారి చిన్ననాగేష్, యాదరాములు, శతరాశి నరేష్, బిర్రు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ..

*నర్మెట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*
హైదరాబాదులో ఈనెల 19, 20, 21 తేదీలలో నిర్వహించనున్న ఎక్స్పో కార్యక్రమానికి మండలఫోటోగ్రాఫర్స్ హాజరుకావాలని సంఘం మండలశాఖ



అధ్యక్షుడు గుండేటి రామచందర్ అన్నారు. ఎస్సై నైనాల నగేష్‌తో కలిసి స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో మంగళవారం వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు. ఎక్స్పోలో నూతన టెక్నాలజీతోపాటు నూతన కెమెరాలు ఫ్యాషన్ షో లాంటివి ప్రదర్శింపబడతాయన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలబోజు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, జిల్లా ఆర్గనైజర్ చరణ్‌కుమార్, మండల గౌరవ అధ్యక్షుడు వలబోజు రమేష్, కుటుంబ భరోసా కన్వీనర్ గొలుసుల కరుణాకర్, సభ్యులు బోడికే వినోద్ కుమార్, అంజి, లక్ష్మణ్, శ్రీకాంత్, అరుణ్, ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.




## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో వ్యక్తికి జైలుశిక్ష

*తరిగొప్పుల, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :*
తరిగొప్పుల మండలపరిధిలో ఎస్సై గుగులోతు శ్రీదేవి గత జూన్ 25న డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తుండగా మండలపరిధిలోని రూప్ల తండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్య వీరన్న అనేవ్యక్తి మద్యంసేవించి బైక్ నడుపుతూ పట్టుబడగా కేసునమోదు చేశారు. దీనిపై కోర్ట్ కానిస్టేబుల్ మంగళవారం అతన్ని జనగామ కోర్టులో ప్రవేశపెట్టగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటరామ్ నరసయ్య చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన ఆ వ్యక్తికి ఒకరోజు జైలుశిక్ష, 2వేల జరిమానా విధించారు. శిక్ష నిమిత్తం పోలీసులు అతడిని జనగామ సబ్ జైలుకు తరలించారు.

## నేటి భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

*రఘునాథపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :*



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో సిపిఎంపార్టీ గ్రామశాఖ కార్యదర్శి మీసరగండ్ల నర్సయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం భుక్తి కోసం పెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం జరిగిందన్నారు. అనేకమంది కామ్రేడ్స్ త్యాగ ఫలితమే ఈరోజు తెలంగాణ విముక్తి అయిందన్నారు. అదేవిధంగా రేపు సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ఎంఎ బేబీ బహిరంగ సభకు విచేస్తున్నారని, ప్రజలు కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకమిటీ సభ్యులు పొదల లవకుమార్, పార్టీ సభ్యులు కుక్కలకుమార్, మండలి ఎల్లయ్య, మండలి వెంకన్న, మండలి సంపత్, సరేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడి బంజారా సుగాలీలు ఎస్ టీ లు కాదు : తుడుం దెబ్బ

*కొత్తగూడ సెప్టెంబర్ 16 ప్రభాత వార్త*
లంబాడి బంజారా సుగాలీలు ఎస్ టీ లు కాదని వారికి ఆదిమా సమాజం లక్షణాలు లేదని వారి జీవనం వ్యాపార పరమైన జీవనమని ప్రజాస్వామ్యయుతం గానే రాజ్యాంగ పరంగా నిరూపిస్తాము ఆదివాసీల పోరాటాన్ని రాజకీయ స్వార్ధపరుల చేతుల్లోకి పోనివ్వం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంజ నరసింహారావు అన్నారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణ ఆయన మాట్లాడుతూ ఆదివాసులకు ఎస్టీ రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అందకపోవడానికి ఇతర రాష్ట్రాల నుండి లంబాడీలు బంజారాలు సుగాలీలు వలసలు రావడమే దీని ప్రధాన కారణం ఆ వలసలు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలలో ఎమ్మెల్యే సుమన్ రాథోడ్ ఈ మధ్యకాలంలో జై నూర్ మండలంలో లంబాడి పిల్లల క్యాస్ట్ విషయంలో జిల్లా కలెక్టర్లు ఇచ్చిన తీర్పు కారణాలు. మధ్యప్రదేశ్ బీసీలుగా ఉన్న లంబాడీలు ఎటూర్ నగరం మండల దొడ్ల కొత్తూరు గ్రామానికి వలసలు రావటం ఇలా వ్యాపార పరంగా సెంట్రల్ ఉద్యోగాలపరంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు మహబూబ్ నగర్ నిజాంబాద్ సంగారెడ్డి జగిత్యాల కరీంనగర్ ఖమ్మం మహబూబ్ నగర్ నల్గొండ వరంగల్ ఆదిలాబాద్ అన్ని ప్రాంతాలకు వీరి వలసలు విస్తరించాయి. రాజ్యాంగం అధికారుల 244 (1) ద్వారా గుర్తించిన 5వ షెడ్యూల్ ప్రాంతాలకు విస్తరించి స్థానిక ఆదివాసీల ఉద్యోగాలు కొల్లగొట్ట పడినాయిసెంట్రల్ స్టేట్ రూరల్ విలేజి జాబ్స్ ను విద్యను వీరు కొల్లగొట్టారు ఆదివాసి పిల్లలకు అన్యాయమైన విద్యను అందించే స్కూలు కాలేజీలు యూనివర్సిటీ ప్రత్యేక యూనివర్సిటీస్ వైద్య ఇంజనీరింగ్ విద్యను అందించే కళాశాలలు వీరి వంశమైనాయి. ఎస్ టీ లు గా బీ సి ఏ 13 నెంబర్ నుంచి 149 జీవో ద్వారా ఎస్ టీ లీస్ట్ లోనికి ఎటువంటి కమిటీలు గిరిజన సలహా మండలి రాజ్యాంగ నియామకాలు లేకుండా వీరిని ఎస్టీ జాబితాలోనికి తీసుకురావడం అసలు సామాన్య మొదలైంది వీరిని 342 అధికరణలో గెజిట్ చేయలేదని సెంట్రల్ హోం శాఖలు ధృవకారుస్తున్నాయి. మేము వీరిని 342 అధికరణ ప్రకారం ఎస్టి లిస్టులో చేర్చలేదని ఆదివాసులు అడుగుతే ఆర్.టి.ఐ రిపోర్ట్స్ లో తేట తెల్లం చేస్తున్నాయి దానినే రాష్ట్ర ప్రభుత్వము ఫాలో ఐ ఎస్ టి సర్టిఫికెట్స్ వీరికి జారీ చేస్తున్నారు, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర రాష్ట్రాల నుండి వలసలు గుర్తించటం లేదు ఇలాంటి సమస్యలను రాజ్యాంగపరముగా లేవనెత్తి ప్రజాస్వామ్యయుతంగా ప్రణాళిక బద్ధముగా పద్ధతులు ప్రకారం ప్రభుత్వంపై పోరాడాలని తుడుం దెబ్బ ఆసిఫాబాద్ కొమరం భీమ్ జిల్లా కేంద్రంలో కొమరం భీం పోరాట గడ్డపై నిర్ణయం తీసుకున్నది తేదీ 1409 2025న తీర్మానాలు డిక్లరేషన్ ఎస్ టీ జాబితా నుండి లంబాడి బంజారాలను సుగాలీలను తొలగించాలి జీవో నెంబర్ 149 ద్వారా ఎస్టీలుగా కొనసాగే విధానానికి స్వస్తి పలకాలి. అక్టోబర్ 6 నుంచి భద్రాది కొత్తగూడెం జిల్లాలలో పాదయాత్రలు అక్టోబర్ 15 రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల అధికారులకు వినతి పత్రాలు అక్టోబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అక్టోబర్ 30న రాష్ట్రవ్యాప్తంగా ఐటిడీపీఓలకు వినతి పత్రాలు నవంబర్ 9 న ఉమ్మడి వరంగల్ జిల్లా లో భారీ బహిరంగ సభ డిసెంబర్ 9న కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ పై ఉద్యమ కార్యచరణను తుడుం దెబ్బ దాని అనుబంధ సంఘాలు నిర్దిష్టముగా అమలు చేయటానికి సన్నిద్ధం కావాలని ఉమ్మడి జిల్లాల సమీక్ష సమావేశాలను గడువులోగా పూర్తి చేయాలి అన్నారు. కుంజ నర్సింగరావు మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మునేష్ ఉపాధ్యక్షులు , జ తాటి జనార్ధన్ ఈగం యాకయ్య, కంగాల శ్రీను, సిద్ధ బోయిన నాగేశ్వరావు, సువర్ణఫాక సత్యం పాల్గొన్నారు

## వారోత్సవాల ముగింపు సభనుజయప్రదం చేయాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కొడవటూరు గ్రామంలో అమర వీరులను స్మరించుకుంటూ ఎర్ర జెండాను సిపిఎం మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండలకార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల భాగంగా



బచ్చన్నపేట మండలం అన్ని గ్రామాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నటువంటి అమరవీరుల స్థూపాలకు నివాళులర్పించడం, గ్రామాల్లో జెండాలు ఎగరవేయడం నిర్వహించారు. 17న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ జనగామలో జరిగే భారీ బహిరంగ సభకు బచ్చన్నపేట మండల ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాములు, రామగళ్ళ అశోక్, పార్టీ సభ్యులు నడిగట్టు నర్సింహులు, మిర్లాపురం నరసయ్య, పాకాలపోచవ్వ, మేక మల్లమ్మ, అంజవ్వ, మల్లం రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సే మా బాధ్యత

**-రూరల్ సీఐ సర్వయ్య**

*మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్16,ప్రభాతవార్త:*
ప్రజల శ్రేయస్సే మా బాధ్యత అని మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని ప్రధాన రహదారుల్లో గుంతలు ఏర్పడడం ద్వారా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని తాళ్లపూసపల్లి నుండి కేసముద్రం వరకు ప్రధాన రహదారుల్లో ఏర్పడిన గుంతలను మట్టి, కంకరతో పూడ్చివేయించారు. అదేవి



ధంగా రోడ్డుకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగింపజేశారు. సీఐ వెంట ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.


**JAYAMUKHI INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES**
Autonomous & NAAC with 'A' Grade ,Narsampet, Warangal-506332. Cell: 8897971169, 9398077432
**M.Tech. & MBA B-CATEGORY ADMISSION NOTIFICATION**

| | | | | | |
|---|---|---|---|---|---|
| M.Tech | CSE-09 | Embedded systems-07 | CODE:**JAYA1** | MBA-18 | CODE:**JMIT** |
| Jayamukhi Institute of Management Sciences (Affiliated to KU) | | | | MBA-36 | CODE:**JMIM** |

Applications can be either obtained from the institution or download from the institute website www.jits.in. Applications should reach on or before 04.10.2025. Admissions are made as per TGCHE Rules.

**Sd/-Principal**

# మంత్రి శ్రీధర్‌బాబుని ఎదుర్కోలేకనే శ్రీపాదరావుపై అసత్య ఆరోపణలు

-రాజకీయ స్వార్థం కోసమే శ్రీపాదరావుని అవమానిస్తున్న పుట్ట మధు

-పుట్ట మధుకు రాజకీయ ఓనమాలు దిద్దించిన శ్రీపాదరావు..

-కాటారం మండలకేంద్రంలో పుట్ట మధు దిష్టిబొమ్మ దగ్ధం



కాటారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్‌రావు, పలిమెల మండలాల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు దిష్టిబొమ్మను మంగళవారం దగ్ధం చేశారు. అనంతరం పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజకీయంగా మంత్రి శ్రీధర్‌బాబుని ఎదుర్కోలేక వారి తండ్రి శ్రీపాదరావు పైన ఇష్టాను సారంగా పుట్ట మధు మాట్లాడుతున్నాడని, ఇది కేవలం రాజకీయ స్వలాభం కోసం అజాతశత్రువు అయినటువంటి ఆ మహనీయుడు మీద నిందలు వేయడం సరికాదని, స్వర్గీయ శ్రీపాద రావు నిన్ను చేరదీసి రాజకీయ ఓనమాలు దిద్దించి రాజకీయంగా ప్రోత్సాహం అందించిన ఆ మహనీయుని మీద సంస్కారహీనంగా తప్పుడు ప్రచారాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాల్సిందిగా తెలిపారు. మంథని నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి పరిచిన ఘనత శ్రీపాదరావుదని, అలాంటి మహనీయుని గుర్తుగా విగ్రహాలు ఏర్పాటు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. శ్రీపాద రావుని రాజకీయంగా వాడుకొని మంత్రి శ్రీధర్‌బాబుకి వెన్నుపోటు పొడిచి నేడు రాజకీయ స్వలాభం కోసం అజాతశత్రువు అయినటువంటి శ్రీపాదరావు విగ్రహాలను ధ్వంసం చేస్తానని ప్రకటన చేయడానికి సిగ్గుండాలని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏనాడు గుర్తుకు రాని బహుజన వాదం కేవలం ఇప్పుడు రాజకీయంగా బహుజన వాదాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాలి అనుకుంటున్నావని అన్నారు. మంథని నియోజకవర్గంలో దళితుల పట్ల చేసిన అన్యాయాలని ప్రజలు ఇంకా మరిచిపోలేదని, నడి రోడ్డుమీద లాయర్ల దంపతుల హత్యలో ప్రధానంగా వినిపించే పేరు నీదేనని ఈ కేసు సుప్రీంకోర్టు సిబిఐ విచారణ చేపట్టాలని తీర్పు ఇవ్వడంతో మతి భ్రమించి మాట్లాడుతున్నావని, ప్రత్యక్షంగా పరోక్షంగా మంథని నియోజకవర్గంలో పలువురి దళితుల హత్యలకు కారకునివి నువ్వు, అలాంటి నువ్వు మా నాయకులు శ్రీపాదరావు గురించి పదే పదే నోటికి వచ్చింది వాగితే మా మహిళా కాంగ్రెస్ సైన్యం నీ అంతు చూసేదాకా వదిలిపెట్టమని హెచ్చరించారు. నీ ఉనికిని కాపాడుకోవాలను కుంటే ప్రజలకి మంచి చేయాలి కానీ, ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తే ఆ ప్రజలే నిన్ను రాజ కీయంగా సమాధి చేస్తారని అన్నారు. మరోసారి ఇలాంటి చిల్లర ఆరోపణలు మానుకోకుంటే నువ్వు ఎక్కడికి వెళ్తే అక్కడ మహిళా కాంగ్రెస్ శక్తి నిన్ను అడ్డుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, ఐజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, మాజీ జడ్పీటీసీలు ఆంగోతు సుగుణ, కొండ రాజమ్మ, లింగమల్ల శారద, గుడాల అరుణ, మాజీ ఎంపిపిలు పంతకాని సమ్మయ్య, బస్సోద రాణిబాయి, కురుసం బుచ్చక్క, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న-రమేష్ రెడ్డి, జాగరి రాజబాపు, సుందిళ్ల ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తం అంటిన చేతులతో పూలమాలలు వేసే చరిత్ర నీది..!

-పద్ధతి మార్చుకో పుట్టా...!

-విగ్రహాలపై రాజకీయం చేయడం కాంగ్రెస్ చరిత్రలోనే లేదు..

-పుట్ట మధుపై విరుచుకుపడ్డ కాంగ్రెస్ నాయకులు..



**కాళేశ్వరం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త** మహదేవపూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరులతో సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..పుట్ట మధు చేసిన అనుచిత వాక్యాలపై వారు ధ్వజమెత్తారు. రాజకీయం చేసి పబ్బం గడుపుకునే, పుట్ట మధు మంథని ప్రాంత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్, స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు, వారి కుమారులు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులను, నోటికి వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. అన్నారంలో శ్రీపాదరావు మరణించిన ప్రదేశంలో మహనీయుని కాంస్య విగ్రహం. ఏర్పాటుకు స్థూపం నిర్మిస్తే దానిపైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టి ఈ ప్రాంత ప్రజలను అవమానించింది నువ్వు కాదా అని ప్రశ్నించారు, ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే శ్రీపాదరావు విగ్రహాలను నీ అనుచరులతో దాడి చేయించి శునకానందం పొందిన చరిత్ర మీదని ధ్వజమెత్తారు. రక్తం మరకలు అంటిన నీ చేతులతో మహనీయుల విగ్రహాలకు పూలదండలు వేసే అర్హత కూడా పుట్ట మధుకు లేదని వారు అన్నారు. మహనీయుల విగ్రహాలపై రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే లేదని, పుట్ట మధు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఇకనైనా పుట్ట మధు పద్ధతి మార్చుకొని బుద్ధి తెచ్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, ఫ్యాక్స్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకర్, కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, కోట సమ్మయ్య, సీనియర్ నాయకులు వామన్ రావు, సంతోష్, గణేష్, రవి చందర్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల నివారణకు సత్వర చర్యలు చేపట్టాలి

కాటారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్, జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి ఆదేశాల మేరకు జిల్లా ఎపిడమిక్ టీం, స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం.మౌనిక ఆధ్వర్యంలో కాటారం మండలంలోని గల అంకుషాపూర్, గంగారం, కొత్తపల్లి గ్రామాలలో డ్రై డే పర్యవేక్షించినట్లు తెలిపారు. గంగారం, అంకుషాపూర్ గ్రామాలలో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారన్నారు. జిల్లా ఎపిడమిక్ టీం ప్రజలకు డ్రైడే పట్ల అవగాహన కల్పించి గ్రామాలలో డ్రైడే నిర్వహించారు.వైద్య శిబిరాలలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, డయేరియాలాంటి వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ పరిసర పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి గుంటలు ఉన్నట్లయితే వెంటనే పూడ్చివేయాలని తెలియజేశారు. ఇండ్లలో ఉండే పాత టైర్లు కూలర్లలో నీళ్లు, కొబ్బరి బోండాలు, పాత సమానం, కొబ్బరి చిప్పలు, రుబ్బురోలలో నీరు నిల్వ ఉండి అందులో దోమలు పుట్టు పెరుగుతాయని, అట్టి దోమలు కుట్టినట్లయితే డెంగ్యూ చికెన్ గునియా, మలేరియా జ్వరాలు సంభవిస్తాయని తెలియజేశారు. కావున ప్రజలందరూ తప్పకుండా ప్రతి శుక్రవారం, మంగళవారము డ్రై డే నిర్వహించుకోవాలని తెలియజేశారు. డ్రైడే నిర్వహించకపోయినట్లయితే సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని, కాబట్టి ప్రజలు తప్పకుండా దోమతెరలు వాడుకోవాలన్నారు. జెట్ కాయిల్స్ బిల్లలు వాడాలని, కిటికీ తలుపులకు ఇంటి దర్వాజాలకు దోమలు లోపలికి రాకుండా జాలీలు పెట్టించుకోవాలన్నారు. ప్రజలు వ్యవసాయ పనులకు వెళ్ళినప్పుడు త్రాగునీటిని ఇంటిదగ్గర కాచి వేడి చేసి చల్లార్చిన నీటిని వెంట తీసుకెళ్లాలన్నారు. తినే ఆహారాన్ని ఎప్పటికప్పుడు వేడిగా చేసుకొని తినాలని, ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా ఎపడమిక్ టీం రమేష్ కుమార్, సతీష్ కాపర్తి రాజు, తలకోటి పరమేశ్వర్, ఊరుగొండ గోపి, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్, డాక్టర్ ప్రియాంక, మహిళా హెల్త్ సూపర్వైజర్ సరళ, మహిళా హెల్త్ అసిస్టెంట్లు పి.లక్ష్మి, కుమ్మరి రజిత, మనోరమ, జె.సునీత, ఆశా కార్యకర్తలు లక్ష్మి, సవిత, పార్వతి, కవిల, కాంత గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.






# లో ఓల్టేజీ సమస్యకు పరిష్కారం..

-ఎర్రగుంటపల్లిలో 100కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



**కాటారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త** లో ఓల్టేజీ సమస్యతో అనేక సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న కాటారం మండలకేంద్రంలోని ఎర్రగుంటపల్లి వాసులకు లో ఓల్టేజీ సమస్య తీరింది. సీఎండి ఆదేశాల మేరకు లో ఓల్టేజీ ఉన్న ప్రాంతాల్లో నూతన ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చడం జరిగిందని తెలిపారు. కాగా మంగళవారం సితఈ రాజు చౌహాన్, ఎస్ఈ మల్సూర్, డిఈ పాపిరెడ్డి, డి.సదానాందం, ఏడిఈ నాగరాజు, ఏఈ ఉపేందర్, లైన్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కాంత్, లైన్‌మెన్ చంద్రమౌళితో పాటు సిబ్బంది పాల్గొని ప్రారంభించారు.

# చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ విద్యుత్ సరఫరాకు సిద్ధం

కాటారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని చిన్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కోసం గారెపల్లి సబ్‌స్టేషన్‌ను సితఈ రాజు చౌహాన్, ఎస్ఈ మల్సూర్, డిఈ పాపిరెడ్డి, సదానందం, ఏడిఈ నాగరాజులు ప్రొటెక్షన్ వింగ్, టెక్నికల్ వింగ్‌లు పాల్గొని టెస్ట్ చేసినట్లు తెలిపారు. దీంతో విద్యుత్ శాఖ విద్యుత్ సరఫరాను ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని వారు వెల్లడించారు.

# విద్యుత్ అధికారులకు ఘన సన్మానం

కాటారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంటపల్లిలో విద్యుత్ లో ఓల్టేజీ సమస్య ఉండడంతో గ్రామంలోని ప్రజలు సంబంధిత అధికారులకు విద్యుత్ సమస్యను తెలియజేయడంతో వెంటనే స్పందించి ఎర్రగుంట పల్లిలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి దానిని మంగళవారం ప్రారంభించారు. దీంతో ఎర్రగుంటపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తు విద్యుత్ అధికారులను సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానింపజేసి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సన్మానింపజేసిన వారిలో విద్యుత్ శాఖ సితఈ రాజు చౌహాన్, ఎస్ఈ మల్సూర్, డిఈ పాపిరెడ్డి, ఏడిఈ నాగరాజు, ఏఈ ఉపేందర్, లైన్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కాంత్, లైన్‌మెన్ చంద్రమౌళి, ఏఎల్ఎంలు రమేష్, శ్రీకాంత్, అన్‌మ్యాన్డ్ మహేష్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేస్తేనే అభివృద్ధి పనులు

**కాటారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త** నిధులు మంజూరు చేస్తేనే అభివృద్ధి పనులు కొనసాగించడం జరుగుతుందని కోరుతూ కాటారం మండల పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఎంపీడీఓ అద్దూరి బాబుకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గంగారం పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, చింతకాని గద్దం నాగరాజు, శంకరాంపల్లి పందిరి శ్రీనివాస్, అంకుషాపూర్ నవ్యశ్రీ, ఒడిపిలవంచ అపర్ణతో పాటు తదితరులు ఉన్నారు.

# కంఠమహేశ్వర స్వామికి బోనాలతో గౌడులు కదలి రావాలి



నర్సంపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు అక్టోబర్ 4 నుంచి 7 వరకు నిర్వహిస్తున్నామని దీనికి ప్రతి ఒక్క గౌడ కుటుంబం నుంచి బోనాలు తరలి రావాలని పట్టణ గౌడ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్ కోరారు. మంగళవారం నర్సంపేట మున్సిపల్ కమిషనర్ భాస్కర్ కు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ దాత సోల్తి సారయ్య గౌడ్ కు, నర్సంపేట డివిజన్ గౌడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గండి లింగయ్య గౌడ్ కు ఆహ్వాన పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకోసారి కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు నర్సంపేట పట్టణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి అక్టోబర్ మొదటి వారంలో కంఠమహేశ్వర స్వామి బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దీనిలో భాగంగా పట్టణంలోని ప్రతి గౌడ కుటుంబం నుంచి బోనాలు తరలి రావాలని కోరారు. దీనికోసం ప్రజలందరినీ సమాయత్తం కోసం సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. గౌడ కులస్తులు సమిష్టిగా నిలిచి కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలను విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు. నర్సంపేటలో నిర్వహించే కంఠమహేశ్వర స్వామి ఉత్సవాల కోసం ఆలయ పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని కమిషనర్ భాస్కర్ ను కోరారు. అనంతరం కమిషనర్ భాస్కర్ కంఠమహేశ్వర స్వామి ఆలయానికి వచ్చి సౌకర్యాల ఏర్పాటు పై పరిశీలన చేశారు. అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్ కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షులు బొమ్మగాని కుమారస్వామి గౌడ్, గిరగాని చంద్రమోళి గౌడ్, తాళ్ళపెల్లి చంద్రమోళి గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, నాతి సదానందం గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్ సురేష్ గౌడ్, తాబేటి లక్ష్మణ్ గౌడ్, మండ వీరన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి యొక్క బాధ్యత




నర్సంపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి ఒక్కరి యొక్క బాధ్యత, ఓజోన్ పొర లేకపోతే మానవాళి యొక్క మనుగడే సాధ్యం కాదని కాకతీయ యూనివర్సిటీ రసాయన శాస్త్రం విభాగం డీన్ ప్రొఫెసర్ జి. హనుమంతు, పింగిలి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లెఫ్టినెంట్ డాక్టర్ బత్తిని చంద్రమోళిలు అన్నారు.

నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేటలో రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన డాక్టర్ కందాల సత్యనారాయణ, డాక్టర్ బద్రు భూక్య సమన్వయకర్తలుగా అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం( ఓజోన్ డే) పురస్కరించుకొని సింపోజియం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ అతినీలలోహిత కిరణాల నుంచి ప్రాణకోటిని కాపాడుతున్నది ఓజోన్ పొర కావున దానిని కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ సైన్స్ డీన్ ప్రొఫెసర్ జి హనుమంతు మాట్లాడుతూ సూర్యుని నుంచి వెలువడే కిరణాలు నేరుగా భూమిపై పడకుండా అందులో ఉండే అతినీలలోహిత కిరణాలు ఓజోన్ పొర సంగ్రహించి, ప్రాణకోటికి వాటిల్లే ముప్పు నుంచి కాపాడుతుంది. మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం వలన ఓజోన్ పొర క్షీ ణత కు కారణాలని తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, క్విజ్ కాంపిటీషన్, వక్తృత్వ పోటీలు నిర్వహించి వారిని బహుమతులు అందజేసి విషయ అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) ప్రిన్సిపల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరీ ఎంఎంకె రహీముద్దీన్, డాక్టర్ ఎమ్. రాంబాబు, డాక్టర్ రాజీరు, డాక్టర్ బి. గాయత్రి, ఎస్. రజిత, ఆర్. రుద్రాణి, డాక్టర్ సంధ్య, డాక్టర్ పూర్ణచందర్, వీరన్న ,పిడి రమేష్, మాధవి, డాక్టర్ గ్లోరి, నిజాం, రాకేష్, దేవేందర్, దివ్య, సతీష్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

## -డీఈవో రంగయ్యనాయుడు


చెన్నారావుపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త





పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు అన్నారు. చెన్నారావుపేట, నెక్కొండ, జోనల్ స్థాయి 69వ ఎస్జిఎఫ్ఐ క్రీడా పోటీలు మండల కేంద్రం సిద్దార్థ గురుకుల హైస్కూల్ ఆవరణంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా డీఈవోతో పాటు నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు యువకులకు ఎంతో భవిష్యత్ ఉంటుందన్నారు. శారీరక మానసిక ఉల్లాసం పెరిగి క్రమశిక్షణ పోటీతత్వం అవలంభిస్తాయన్నారు. తాము విద్యార్థి దశలో స్విమ్మర్‌ను అన్నారు. ఏదో ఒక క్రీడను ఎంచుకొని ఏకాగ్రత పట్టుదలతో రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారన్నారు. ఉపాధ్యాయులు సైతం అలాంటి వారిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. కాగా క్రీడల నిర్వహణకు మెమోంటోల కోసం, దుస్తుల కోసం మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సొసైటి మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి రూపాయలు 50వేలు అందించగా విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి క్రీడాకారులకు, విద్యార్థులకు భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమానికి ఉప్పరపల్లి హైస్కూల్ హెచ్ఎం తేజావత్ జయ అధ్యక్షత వహించగా జిల్లా ఏఎంఓ సుజన్‌తేజా జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా సెక్రటరి సారంగపాణి, విద్యా సంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, ఎంపిడివో శ్రీవాణి, జోనల్ సెక్రటరి వీరగోని స్వప్న, ఎంఈవో రవికుమార్, రమేష్‌తో పాటు ఆయా పాఠశాలల హెచ్ఎంలు వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్, బిక్షపతి, సతీష్, మంజుల, సుజాత, కమలమ్మ, నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌డబ్ల్యూఎఫ్(సీఐటియు) ఆవిర్భావ దినోత్సవం



నర్సంపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

ఎస్‌డబ్ల్యూఎఫ్(సీఐటియు) యూనియన్ ఆవిర్భావ దినోత్సవము డిపోముందు జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో సెక్రటరీ ఒరుగంటి కొమ్మాలు జెండా ఆవిష్కరించి మాట్లాడారు. నండూరి ప్రసాద్ రావు స్థాపించిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ కార్మికులకుపోరాడే హక్కును యజమాన్యంతో పోట్లాడి చెట్టు యూనియన్ను స్థాపించారని అన్నారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిశెట్టి రంగయ్య, సుధాకర్, వెంకన్న, రాజు, కార్యదర్శి ఒరుగంటి కొమ్మాలుతదితర కార్మికులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

చెన్నారావుపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

నేడు చెన్నారావుపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఉంటాయని మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ తెలిపారు. ముందుగా లింగాపురంలో సీసీ రోడ్డు పనులకు అలాగే ఉప్పరపల్లి, కోనాపురం, అక్కల్‌చెడ, బోజర్వు గ్రామాల అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు అమీనాబాద్‌లో ఈ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఇందుకు కార్యకర్తలు, అభిమానులు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## బిజెపి బూత్ అధ్యక్షుడికి పరామర్శ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బిజెపి బూత్ కమిటి అధ్యక్షులు గుళ్లపెల్లి రాజును ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. అతని తండ్రి ఐలుమల్లు మంగళవారం మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల రాజశేఖర్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట పార్టీ నాయకులు సంగెం శంకర్, ఏదునూరి విజయ్‌కుమార్, మరాటి ఉప్పలయ్య, హరికృష్ణ, సుమన్ పాల్గొన్నారు.

## నేడు పిహెచ్‌సిలో దంత వైద్య శిబిరం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

స్థానిక చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు ప్రత్యేక దంత వైద్య శిబిరం నిర్వహస్తున్నట్లు వైద్యాధికారిని డా. సరోజ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వస్తనారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డీఎంఅండ్‌హెచ్‌వో ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రత్యేక డెంటల్ వైద్యులు అందుబాటులోకి వస్తున్నందున ప్రజలు దంత పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలన్నారు.

## మోడల్ సోలార్ విలేజ్‌స్కీంపై అవగాహన

ఖానాపురం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



మండలంలోని బుధరావుపేట్ గ్రామపంచాయతీ కార్యాలయములలో మోడల్ సోలార్ విలేజ్ స్కీం పై ప్రత్యేక ప్రచార కార్యక్రమం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ మేనేజర్, టీజీఆర్ఈడీసీవో రాజేందర్ ఎన్‌పీడీసీఎల్ ఏఈ మంగ, యాదవ ఫీల్డ్ ఆఫీసనర్ నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు. అధికారులు గ్రామ ప్రజలకు ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు, లబ్ధి పొందే విధానాలు వివరించగా, ప్రజలు అడిగిన సందేహాలకు సమాధానములు ఇచ్చారు. గ్రామ ప్రజల్లో సౌరశక్తి వినియోగంపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

## పత్తి దిగుమతులపై ll శాతం ఫ్యాక్స్‌ను రద్దు చేయాలి



దుగ్గొండి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

పత్తి దిగుమతులపై 11 శాతం ఫ్యాక్స్‌ను రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం పత్తి రైతుల ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22న పత్తి రైతుల ఉమ్మడి జిల్లా సదస్సు తెలంగాణ రైతు భవనం అబ్బనికుంట వరంగల్‌లో జరుగుతుందన్నారు. రైతులు అధిక సంఖ్యలో తరళిరావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశ వ్యవసాయ రంగాన్ని ఎప్పుడెప్పుడు అప్పచెప్పలనే విధంగా తహ తహలాడుతున్నారన్నారు. పత్తి రైతుల సదస్సుకు ముఖ్య అతిథులు హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్, ప్రొఫేసర్ కూరపాటి వెంకనారాయణ తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షుడు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లడే మోహన్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు పరపాటి రవీందర్, రేమిడాల దామోదర్‌రెడ్డి, గుండెకారి రాజేశ్వర్‌రావు, జంగ జనార్ధన్‌రెడ్డి, నల్ల విజేందర్, రైతులు నర్సిరెడ్డి, కర్ణాకర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ పోషణ్ నెలరోజుల ప్రణాళిక

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ఎనిమిదో రాష్ట్రీయ పోషణ్ నెల రోజుల కార్యక్రమాలపై సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జిల్లాలోని సిడిపిఓలు, పోషణ్ అభియాన్ సిబ్బంది,మెడికల్ అండ్ హెల్త్, పంచాయతీరాజ్, విద్యాశాఖ వారితో కలిపి పోషణ అభియాన్ కన్వర్జేన్స్ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశంలో రోజువారీగా నిర్వహించిన కార్యక్రమాలను పునః సమీక్ష చేస్తూ అన్ని శాఖల సమన్వయంతో నెలవారి కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా జిల్లా కలెక్టర్ సూచించారు.

**జిల్లా కలెక్టర్ చర్చించిన ముఖ్య అంశాలు:** ప్రతి గ్రామంలో పోషణ అవగాహన ర్యాలీలు, పోషణ వాణిజ్య ప్రదర్శనలు నిర్వహించాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో "పోషణ్ ర్యాలీలు", ఆరోగ్య పరీక్షలు,బి.ఎం.ఐ పరీక్షలు నిర్వహించాలి.గర్భిణులకు చిన్నారులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేయాలి.స్థానిక విద్యార్థులు, మహిళా సంఘాలు, సర్వే సభ్యుల ద్వారా ప్రజల్లో పోషణపై అవగాహన కల్పించాలి.ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పోషకాహారానికి సంబంధించిన సలహాలు అందించాలి.

**విశేష కార్యక్రమాలు:** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ గురువులు, అంగన్‌వాడీ కార్యకర్తలతో కలసి వివిధ కార్యక్రమాలు, తల్లి సమావేశాలు, వంటల పోటీలు, పోషకాహార ప్రదర్శనలు, పాలుపండ్లు పంపిణీ మొదలైనవి నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు, జిల్లా సంక్షేమ అధికారి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓలు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పూర్తి. జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరగనున్న సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవ వేడుకల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్17 వ తేదీ ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని , గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని సూచించారు.ప్రజా పాలన దినోత్సవ వేడుకలు 2025.ఉదయం 9.45 నిమిషాలకు కలెక్టర్ కార్యాలయానికి జిల్లా ఎస్పి చేరుకుంటారు.ఉదయం 9.50 నిమిషాలకు కార్యాలయానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చేరుకుంటారు.ఉదయం 9.55 నిమిషాలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేరుకుంటారు.ఉదయం



10.00 గంటలకు రాష్ట్ర మంత్రి సీతక్క జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు.ఉదయం 10.05 నిమిషాలకు రాష్ట్ర మంత్రి సీతక్క గౌరవ వందనం స్వీకరిస్తారు.ఉదయం10.10 నిమిషాలకు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రజా పాలన దినోత్సవం గురించి ప్రసంగిస్తారు.ఈ వేడుకలకు అధికారులు , ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# పేదోళ్లకు...పెద్దకొడుకై...

కార్మికుడి కుటుంబానికి కల్వకుంట్ల అండ..

మైదం మహేష్ కుటుంబానికి కేటీఆర్ ఆర్థిక సహాయం

5,50,000 రూపాయల ఆర్థికసాయాన్ని అందజేత

పోస్టల్ బాండ్ అందించిన బడే నాగజ్యోతి, కాకుల మర్రి లక్ష్మణ్ బాబు

మైదం మహేష్ ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనే

ప్రతి నెల ఒకటో తారీఖునా జీతాలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం

జీతాలు ఇవ్వకపోవడం తో మనోవేదనతో కార్మికుడి ఆత్మహత్య

రూ. 50 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలిటి

ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు, నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి

**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని మాధవరావు పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ కార్మికునికి ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆర్థిక సహాయం అందజేశారు. ములుగు నియోజకవర్గ ఇన్ఛార్జి బడే నాగజ్యోతి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు మంగళవారం రోజున మైదం మహేష్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల 50 వేలు పోస్టల్ బాండ్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



మైదం మహేష్ ఆత్మహత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యనే అని ఆరోపించారు. ఐదు నెలల నుండి వేతనం అందడం లేదని ములుగు మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు మైదం మహేష్ ఆత్మహత్యకు కారణం కాంగ్రెస్ సర్కార్ రే నని విమర్శించారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన సర్కార్ మహేష్ మరణ పై దుష్ప్రచారం చేయడం దుర్మార్గం అని అన్నారు. మంచినీళ్లు అనుకోని పురుగుల మందు తాగినట్టు చెప్పి ఒక ఫేక్ వీడియోని సృష్టించి సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పారిశుద్ధ కార్మికునికి గత ఆరు నెలల వేతనం అందడం లేదని కూతురు వైద్యం చేయడానికి చేతిలో చిల్లి గవ్వలేదని కుటుంబ పోషణ భారంగా మారిందనీ మనోవేదనకు గురై పురుగుల మందు తాగి మైదం మహేష్ ఆత్మహత్య చేసుకోవడం తో ముగ్గురు ఆడపిల్లలు దిక్కు తోచని స్థితిలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉందని తెలిపారు. చనిపోయిన మైదం మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడం లేదని ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ఉద్దేశంతో భిక్షాటన కార్యక్రమం చేసి ఆ మొత్తం వచ్చిన విరాళాలను 101116/ వారి కుటుంబానికి అందజేశామని అన్నారు. మైదం మహేష్ మరణంపై ఎంక్వయిరీ జరిపించాలని బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న మైదం మహేష్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.50 లక్షల రూపాయల పరిహారంతో పాటు అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 5,50,000/ రూపాయలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, పాల్లెపు శీనువాస్, లింగాల రమణారెడ్డి, లకావత్ నరసింహ నాయక్, కుడుముల లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై అశోక్ రుద్రమదేవి, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, మాజీ జెడ్పిటిసి గోపాల్ రెడ్డి,సినియర్ నాయకులు పోమా నాయక్, మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై అశోక్, ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, ములుగు మండల ప్రధాన కార్యదర్శి భూక్య మురళి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమోళి, ములుగు మండలం ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, బైకాని సాగర్, మల్లంపల్లి మాజీ సర్పంచ్ చంద కుమారస్వామి, మాజీ ఎంపిటిసిలు దేవినేని స్వామి రావు, గొర్రె సమ్మయ్య, గండి కుమార్, మసిపెద్ది సత్యనారాయణ రావు, జాటోత్ లాలు, జన్నారపు శీను, అనుముల సురేష్, డైరెక్టర్ వేల్పురి సత్యం, మాదం సాగర్, బుల్లెట్ ఒదెలు, ముడతనపెల్లి మోహన్,సానికొమ్ము ఆదిరెడ్డి, పాడియా చంటి, అంకుస్, లియాకత్ అలీ, భూక్య అమర్ సింగ్, గజ్జి నగేష్, ఇరుపవిజయ, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త



## సెకండ్ ఏఎన్ఎమ్ ల ముందస్తు అరెస్టు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):




మండలంలో విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎమ్ లను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎమ్ లు మాట్లాడుతూ.. గత 16 సంవత్సరాలుగా సెకండ్ ఏఎన్ఎమ్ గా కాంట్రాక్ట్ పద్దతిలో ఉద్యోగంలో కొనసాగుతున్న తమను ఇన్ని రోజులు ఎన్సీడీ ఆన్లైన్ లేకుండా ఆఫ్లైన్ లో చేసేవాళ్లమని, ఇప్పుడు ఆఫ్ లైన్ తో పాటు ఆన్లైన్ లో కూడా చేయాలని రాష్ట్ర మరియు జిల్లా అధికారులు తమపై ఒత్తిడి తీసుకొస్తున్న సందర్భంగా తాము కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించగా తమను ముందస్తు అరెస్టు చేశారని, ఈ అక్రమ అరెస్టు చేయడం సరికాదని అన్నారు. 16 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగరీత్యా సంబంధించిన ఏ రిపోర్ట్ అయినా ఆఫ్లైన్ లోనే చేస్తామని, ఆన్లైన్ లో చేయమని ఒత్తిడి చేయకూడదని, రెగ్యులర్ ఏఎన్ఎం లకు ఇచ్చే జీతాలు అలవెన్స్ అన్ని వారితో పాటు సమానంగా ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఏ శాఖలో లేని విధంగా గత 16సంవత్సరాలుగా తాము వైద్య శాఖలో రెండవ ఏఎన్ఎమ్ లుగా కొనసాగుతున్న తమను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కనకలక్ష్మి , సుశీల, రజిత, స్వప్న, కల్పన, సత్య, స్వర్ణలత, వజ్ర తదితరులు ఉన్నారు.

## 18న ములుగు జిల్లాకు సీఎం రాక

**ములుగు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :** ఈనెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ములుగు జిల్లాకు రానున్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపొందించడంలో భాగంగా మేడారం వస్తున్నట్లుగా అధికారులు, రాజకీయ వర్గాలు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత హోదాలో



మేడారం వనదేవతల వద్దకు వచ్చి తల్లుల ఆశీస్సులతో ఇక్కడి నుండి పాదయాత్ర ప్రారంభించారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన భారీ మెజార్టీతో గెలవడమే గాక కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సభ్యులతో గెలుపొందడంతో ముఖ్యమంత్రి అయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మేడారం రానున్నారు. వాస్తవానికి ఈనెల 13వ తేదీన మేడారం వస్తారని ప్రోగ్రాం నిర్ణయం అయిన నేపథ్యంలో అనివార్య కారణాల వల్ల ఆయన రాక వాయిదా పడింది. దీనితో తిరిగి ఈనెల 18 ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ వద్దకు వస్తారని ప్రోగ్రాం నిర్ణయించనైనది. 2026 జనవరి 28 నుండి 31వ తేదీ వరకు మేడారం మహా జాతర జరగనుంది. జాతరకు మునుపెన్నడూ లేని రీతిలో ప్రభుత్వం 150 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ నిధులతో జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించనుంది. అలాగే శాశ్వత అభివృద్ధి పనుల కోసం రూపాయలు 236 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. మాస్టర్ ప్లాన్ కింద రహదారులు, వసతి గృహాలు, సౌకర్యాల కేంద్రాలు, శాశ్వత మౌలిక వసతులకు నిర్మాణం చేపట్టనున్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారక్క జాతర కోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించడం పట్ల జిల్లాలో చర్చ నీయాంశంగా మారింది. మునుపెన్నడూ లేని రీతిలో మంత్రి సీతక్క ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ అత్యధికంగా నిధులు కేటా యించడం పట్ల మేడారం భక్తుల్లో, గిరిజనుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది.

# హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్.**



**ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్16:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీ వేజ్ కార్మికుల ఆరు నెలల పెండింగ్ జీతాలు తక్షణమే కలెక్టర్ గెజిట్ ప్రకారం చెల్లించాలని, వేతనాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో నెంబర్ 64ను వెంటనే రద్దు చేయాలని, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్స్ రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు ఐటిడిఏ ముందు నిరవధిక సమ్మె ఐదవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఐదు రోజులుగా కార్మికులు సమ్మె చేస్తుంటే, ఒకవైపు హాస్టల్ లో పిల్లల వంటలు చేస్తున్న కూడా ప్రభుత్వం ఇప్పటివరకు సమ్మెను పరిష్కరించడం లేదని అన్నారు. ఏ ప్రభుత్వం అయినా వేతనాలు పెంచుతుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు తగ్గించే విధంగా నిర్ణయాలు చేసి గిరిజన కార్మికులకు అన్యాయం చేస్తుందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా లేని ఆంక్షలు ఇప్పుడు ఆర్థిక శాఖ పేరుతో ప్రభుత్వం వేతనాలు తగ్గింపుకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలను జిల్లా కలెక్టర్ గెజిట్ ఆధారంగా చెల్లించే విధంగా ట్రెజరీలకు మార్గదర్శకాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు . మరణించిన డైలీ వేజ్ వర్కర్ల స్థానంలో వారి కుటుంబ సభ్యులు ఐదు సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేస్తున్న వారికి జీతాలు చెల్లించకుండా అధికారులు ఇబ్బంది పెడు తున్నారని అన్నారు. 10 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం మరియు ఐదు లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ , అంత్యక్రియలు ఖర్చు 50000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారాంతపు సెలవులు, రెండు జతల యూనిఫామ్ బట్టలతోపాటు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, హాస్టల్ వర్కర్లు నాగలక్ష్మి ,జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, కమల, సారిబాబు రాజు, యాకలక్ష్మి, స్రవంతి, రాజమ్మ, సమ్మక్క, వసంత, మాణిక్యం , శారద, భారతి, పద్మ, లచ్చిరాం, సత్యం తదితరులు 150 మంది పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## రాష్ట్రస్థాయిసైన్స్ సెమినార్ కు ఎంపికైన యశ్వంత్

ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 16:



మండలంలోని రామన్నగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ముక్కెర యశ్వంత్ రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొయ్యడ మల్లయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16.09.2025 మంగళవారం రోజున మోడల్ స్కూల్ చల్వాయి లో జిల్లా స్థాయిలో ఉన్నత పాఠశాల ల విద్యార్థులకు జరిగిన సైన్స్ సెమినార్ పోటీలలో, జెడ్పి హెచ్ ఎస్ రామన్నగూడెం లో 9 వ తరగతి చదువుతున్న యశ్వంత్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకొని , రాష్ట్ర స్థాయికి ఎంపికైనాడని , ఈ సందర్భంగా ములుగు జిల్లా డి ఇ ఒ సిద్ధార్థ రెడ్డి , జిల్లా సైన్స్ ఆఫీసర్ జయదేవ్ ప్రశంసాపత్రం తో పాటు ఒక పెన్ను ను బహుకరించా రన్నారు.. ఈ సందర్భంగా గైడ్ టీచర్ జి. శ్యామ్ సుందర్ రెడ్డిని , విద్యార్థి యశ్వంత్ ను అభినందించారు.

# విద్యార్థులు సైన్స్ పై మక్కువను పెంచుకోవాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి అన్నారు. మండలంలోని చల్వాయి మోడల్ స్కూల్ నందు మంగళవారం నాడు నిర్వహించ బడినటువంటి జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అధ్యక్షతన నిర్వహించబడగా ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు సెమినార్ కు హాజరైనటువంటి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలను శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించు కోవాలని సైన్స్ పై మక్కువ వలన విద్యార్థులలో ప్రశ్నించే స్వభావం తెలుసుకోవాలనే దృక్పథం పెంపొందుతుందని వారు అన్నారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకత పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయన్నారు. అనంతరం క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్ ఛాలెంజెస్ అనే అంశంపై నిర్వహించబడినటువంటి సైన్స్ సెమినార్ విజేతలను డీఈవో ప్రకట ప్రకటించి అభినందించడం జరిగింది. పాల్గొన్న వారిలో జడ్పిహెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాల విద్యార్థి ఏం యశ్వంత్ ప్రథమ స్థానంలో నిలిచి 18వ తారీఖున నిర్వహించబడే రాష్ట్రస్థాయి సెమినార్లో పాల్గొనడానికి వెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ కాటము మల్లారెడ్డి, ఏటూరు నగరం మండల విద్యాశాఖ అధికారి కొయ్యడం మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు, విద్యాసాగర్ కళాశాల ప్రిన్సిపల్ గందు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 16:



మండల కేంద్రంలో వై ఆర్ జి కేర్ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన సదస్సు ను నిర్వహించారు . ఈ సందర్భంగా లింక్ వర్కర్ కిషన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి హెచ్ఐవి ఎయిడ్స్ మీద ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని , ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పరీక్ష తప్పనిసరి చేయించు కోవాలి అని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పరీక్ష చేయించు కోవాలి ఎందుకనగా ఒకవేళ తల్లికి ఉన్న గాని పుట్టబోయే బిడ్డకి హెచ్ఐవి ఎయిడ్స్ లేకుండా నివారించవచ్చు అని సూచించారు. మనమందరం చేయి చేయి కలుపుదాం హెచ్ఐవి ఎయిడ్స్ ను తరిమికొడదాం ,మరియు భావితరాలను కాపాడుదాం ,ఎయిడ్స్ రహిత తెలంగాణగా తీర్చిదిద్దుతాం అని అన్నారు.

# ఆ మూడు పనులు గాలి కొది లేసి నట్లేనా,,,?

పనులు చేపట్టెందుకు ముందుగానె నిదులిచ్చెను,

ఉలుకు,పలుకు లేకుండా పనుల ఊసెత్తని అధికారులుపడకేసిన

క్యూలైన్లపై రేకులు నిర్మాణం పనులు, నిలిచిన వనంరోడ్డు పనులు,

ఊరట్టం రోడ్డుపై ఊసెత్తని అధికారులు,,



**మేడారం ప్రభాతవార్త 16)** మహ జాతర సమీపిస్తుంది. భక్తులరద్దీ రోజు రోజుకు పెరుగుతుంది, దేవాదాయ శాఖ ద్వార చేపట్టె క్యూలైన్ల పై రేఖుల పనులు నిర్లక్షపు నీడలో ఉన్నాయి. పట్టింపులేదనె ఆరోపనలు వస్తున్నాయి. రూ 3,,08 కోట్లనిధులను ముందుగానే ప్రభుత్వం మంజూరి చేసింది. అయినప్పటికి కాంట్రాక్టర్ నిర్లక్ష వ్యవహారంలో ఉన్నారు. ఒకవైపునె రేఖులు నిర్మించినప్పటికి పునాదివనుల్లో కాంక్రీట్ చేయకుండా వదిలేశాడు. సంబందిత శాఖ అదికారులు కూడపట్టింపులేనట్లుగా ఉన్నారు. కళ్యాణ మండపం ఎదురుగా ఉన్నక్యూలైన్లపనులను గాలికి వదిలేశారు. నిధులు ఉన్నప్పటికి పనులు ముందుకు సాగకుండా గ్రహణం పట్టినచందంగా ఉన్నాయి. ..నిధులున్నా ఊరట్టం రోడ్డు పై పట్టింపేది,,? !!!!!!!!!!ఊరట్టం రోడ్డు నిర్మాణంకు ప్రభుత్వం నిదులను మంజూరిచేసింది అటవీశాఖ అనుమతులు కూడవచ్చాయి. అధికారులు ఊసెత్తడం లోదు. కాంట్రాక్టర్ పనులుచేట్టెదుకు కదలడం లేదు. ఇదేమిచోద్యమె కాని జాతరవస్తె చూద్దాం లే అనివిదంగా వ్యవహరిస్తున్నారు. బుధ, గురు, ఆదివారం రోజులలో భక్తులు అటవీదారుల ద్వారా ఊరట్టంచేరుకుని గద్దెలకు వస్తున్నారు. రోడ్డంతా గుంతలు పడ్డాయి. బురదగా మారింది వాహనాలు కాదుకదా కాలినడకన కూడవెల్ల లేనివిధంగా రోడ్డు ఉంది. ఈరోడ్డుకు మోక్షం ఎప్పుడు కలుగుతుందో యని భక్తులు, ఐలాపురం కొండాయి, తుపాకులగూడెం, ఎలుబాక గ్రామాలప్రజలు ఎదురుచూస్తున్నారు. ..నిలిచినవనంరోడ్డ పనులు!!!!!!!!!!!వనంరోడ్డు పనులు నిలుచుటకు అధికారుల నిర్లక్షం కాంట్రాక్టర్ పట్టింపు లేనితనమే కారణమనే విమర్శలు వస్తున్నాయి. ఈరోడ్డు రెండువిధాలుగా దోహదపడుతుంది. దేవతలకు కంకవణం తెచ్చెందుకు పూజారులు, గ్రామపెద్దలు ఈరోడ్డునుంచె గుట్టకు వెల్లుదురు.జాతరకు నార్లాపురం చింతల క్రాస్ నుంచి పడిగాపురం మీదుగా జంపన్నవాగు కు స్నానాలకు వచ్చెలక్షలాది మందిభక్తులు పిల్లాపాపలతొ మూటముల్లెలు పట్టుకుని వనంరోడ్డు నుంచె వాగుకు చేరుకుంటారు. అందుకే ప్రభుత్వం లక్షలాది రూపాయలను రోడ్డునిర్మాణానికి మంజూరుచేసింది. కానిస్టేబుల్స్ నిర్లక్షం మూలంగా పనులునిలిచిపోయయి.

## రైతులకు సకాలంలో యూరియా అందించాలి.

**ప్రభాతవార్త వాజేడు** మండలంలో రైతులకు సకాలంలో ఎలాంటి నిబంధనలు లేకుండా యూరియా అందించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వాజేడు మండల నాయబ్ తహశీల్దార్ రాము కి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా అందించడంలో విఫలం అయ్యాయని అయిందవాస్తవానికి ఆరోపించారు. దీని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్రంలో పల్లెల్లో యూరియా అందక పత్తి చేను వేసుకున్న రైతులు మొక్కలని పీకి వేసినారని అదేవిధంగా వరి పంట చివరి దశకు చేరుకుంది ఈ సమయంలో రైతులకు యూరియా అందుబాటులో లేక పంట దిగుబడి తగ్గే అవకాశం ఎక్కువగా ఉందని గ్రామాలల్లో యూరియా కావాలి అంటే ఫెర్టిలైజర్ షాపులలో అదనంగా అవసరంలేని మందులను తీసుకుంటే తప్ప యూరియా ఇవ్వనని తెగేసి చెప్తున్నారని యూరియా బ్లాక్ మార్కెట్ కి తరలిపోకుండా తగిన చర్యలు తీసుకోని రైతులకు సకాలంలో యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వాజేడు మండల కమిటీ, కార్యదర్శి గౌరారపు చంద్రశేఖర్, కమిటీ సభ్యులు, తొలేం ముత్తయ్య, రైతులు, దేవయ్య, నాగేశ్వరరావు, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెగా హెల్త్ క్యాంపు విజయవంతం

ప్రభాతవార్త వాజేడు

మండల పరిధిలోని జగన్నాథపురంలో ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు కి అపూర్వ స్పందన లభించింది. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హెల్త్ క్యాంప్ కి విచ్చేసి విజయవంతం చేశారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉన్న వారు ఆయా స్పెషలిస్ట్ డాక్టర్ల వద్ద పరీక్షించుకొని ఉచితంగా మందులు పొందారు. అంతకుముందు ఈ కార్యక్రమాన్ని ఐటిడిఏ ఎటునాగారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ. కోరం క్రాంతి కుమార్ రిబ్బన్ కట్ ప్రారంభించారు. మొత్తం 561 మంది ఓ పి చూపించుకోగా 82 మంది పిల్లల డాక్టర్ వద్ద, 390 మంది జనరల్ చెకప్ చేయించుకున్నారు. వివిధ రోగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్ లు వచ్చిన అందరిని పరీక్షించి వాటికి సంబంధించిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ. సైదులు, స్పెషలిస్ట్ డాక్టర్లు , జనరల్ మెడిసిన్ డాక్టర్ మనోజ్ లాల్, గైనకాలజిస్ట్ డాక్టర్ రిధిమ, పీడియాట్రిషన్ డాక్టర్ రవితేజ, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ మహేందర్, డాక్టర్ మధుకర్ , డాక్టర్ జ్ఞానస, ఆప్తాలమిస్ట్ రాహుల్, కోటిరెడ్డి, వెంకట నరసమ్మ, అనుష, చిన్న వెంకటేష్, సత్యనాగ వేణి తదితరులు పాల్గొన్నారు

# అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి

:భారత రత్న స్వర్గీయ శ్రీ. మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి. వైద్యం రాజగోపాల్ (డిఈ. రిటైర్డ్) ఇంజనీర్స్ డే సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరు అయిన వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఒక గొప్ప ఇంజనీరు, అదే కాకుండా సామాజిక సామాజిక ఇంజనీర్ ,ఎలా అంటే దేశ అభివృద్ధి కోరుకొని భారత దేశ అభివృద్ధికి, ఇండస్ట్రియల్ అభివృద్ధికి, మురుగు నీరు శుద్ధి,వరదల నివారణ, వ్యవసాయ నీటి వనరుల అభివృద్ధికి, నిర్వహణ మరియు ఉత్తర భారతములో గంగా నది మీద రవాణా కొరకు బ్రిడ్జి ల నిర్మాణం ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించిన ఘనత ఒక్క విశ్వేశ్వరయ్య కే దక్కింది. నవాబ్ కాలములో హైదరాబాద్ మూసి లో వరదలు వచ్చి హైదరాబాద్ పట్టణము,జలమయమై ముంపుకు , మరియు ప్రాణ నష్టం జరిగింది. అప్పుడు నవాబ్ గారు శ్రీ విశ్వేశ్వరయ్యః గారిని పిలిపించుకొని ఆయన సలహాతో, వరద నివారణ చర్యలు తీసుకొని, నియంత్రించడం జరిగింది. మరియు అలాగే ఆయన ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఎన్నోవేటివ్ ఆటోమేటిక్



ఫ్లోడ్ కంట్రోల్ గేట్స్ అమరిక,ఇది చరిత్రలో ఆయనకు చాలా మంచి పేరు తెచ్చిపెట్టాయి. నెహ్రూ విజ్ఞప్తి మేరకు గంగా నది పైన ఎన్నో బ్రిడ్జిలుడిజైన్ చేసి నిర్మాణం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో వరంగల్ ఇంజనీర్ విభాగ అధ్యక్షులు చింతకింది శ్రీనివాస్ రీగల్ కాలేజ్ ప్రొఫెసర్ గారు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను గుర్తిస్తూ అతని బాటలో ఆదర్శంగా నడవాలని ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు. మరియు ఈ కార్యక్రమంలో శ్రీ. అనుమాండ్ల రామకోటి జనరల్ సెక్రటరీ , శ్రీ. కుక్కల శ్రీనివాస్ కోశాధికారి ,, గౌరవ అతిథిగా రవీందర్ ఇంజనీర్, అలాగే ఇంజనీర్లు శ్రీ భావన ఋషి, పద్మశాలి ఉద్యోగుల సంఘం మీడియా కార్యదర్శి శ్రీ సాయిరాజు , నరసింహం ,తదితరులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి ఇంజనీర్స్ అందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి సేవలను కొనియాడారు.

## రాష్ట్ర జేఏసీ నేతలను సన్మానించిన టీఎన్జీవోస్

ప్రభాతవార్త సుబేదారి

జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ లను నాంపల్లిలోని టీఎన్జీవో కేంద్ర సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఉద్యోగ సంఘాల జేఏసీ పోరాట ఫలితంగా సాధించుకున్న ఉద్యోగ సంఘాల గుర్తింపు, జీ ఓ 185 ద్వారా ఉద్యోగ సంఘాల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం, ఉద్యోగుల ఆరోగ్య భద్రత కొరకు ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ ను పటిష్టం చేస్తూ విధి విధానాలను రూపొందించుటకు కమిటీ ఏర్పాటు చేసినందుకు కృషి చేసిన మారం జగదీశ్వర్ మరియు కార్యదర్శి ముజీబులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం వారికి మెడికల్ డిపార్ట్మెంట్ లో



మినిస్టీరియల్ విభాగం లో పదోన్నతుల కొరకు వినతిపత్రం ఇవ్వగా వారు సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీ ప్రసాద్ , ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, నవీన్, రామాంజనేయులు, త్రివేణి, ఫాతిమా, వేణుగోపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు గారు కలిసి అభినందించి సన్మానించారు.

## న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రభాతవార్త సుబేదారి:

కార్యదర్శి క్షమా దేశ్ పాండే, హనుమకొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.మంగళవారం రోజున, కాకతీయ జూనియర్ కళాశాల (గర్ల్స్) లో, ముఖ్య అతిథి గా హాజరయిన శ్రీమతి క్షమాదేశ్ పాండే గారు, 18 ఏళ్లలోపు ఏ వ్యక్తితోనైనా జరిగే ఏదైనా లైంగిక చర్యను పోక్సో ) చట్టం లైంగిక నేరంగా పరిగణిస్తుందాని తెలిపారు. పోక్సో చట్టం అనేది పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడానికి రూపొందించబడిన చట్టం, ఇది 2012లో అమలులోకి వచ్చింది మరియు 2019లో సవరించబడింది అని తెలిపారు. పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారికి శిక్షలు కఠినంగా ఉంటాయని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైన పిల్లల పేరు, చిరునామా, కుటుంబ వివరాలు గోప్యాంగ ఉంటాయని తెలిపారు. ఈ రోజులలో ప్రతి




ఒక్కరు సెల్ ఫోన్ వినియోగ పెరిగిందని అందులోనుండి మంచి మాత్రమే గ్రహించాలని తెలిపారు. సెల్ ఫోన్ కి అలవాటు పడి భవిష్యత్ నాశనం చేయవద్దని, చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో వారు రాణించుటకు కృషి చేయాలని, తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు గారు, బాలల న్యాయ మండలి సభ్యులు డాక్టర్ కె గోపికా రాణి గారు, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్ గారు, భరోసా కేంద్రం లీగల్ అడ్వైసర్ చుక్క నీరజ గారు, జిల్లా మహిళా శక్తి కేంద్రం స్వర్ణలత గారు మరియు మానస గారు తదితరులు పాల్గొన్నారు.

# సి పి గారు మా జీతాలు ఇప్పించండి

ఔట్సోర్సింగ్ కార్మికుల ఆవేదన

సెప్టెంబర్ 16, ప్రభాతవార్త,

హన్మకొండ టౌన్ :గత అనేక సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పోలీస్ డిపార్ట్మెంట్లో ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు స్వీపింగ్ మరియు స్కావెంజర్స్ గా పని చేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది కార్మికులు పనిచేస్తుండగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 350 మంది కార్మికులు ఔట్సోర్సింగ్ పద్ధతిపై పోలీస్ డిపార్ట్మెంట్లో ఏసీపీ కార్యాలయాలు, పోలీస్ పోలీస్ స్టేషన్లలో స్వీపింగ్ మరియు స్కావెంజర్స్ గా పనిచేస్తున్నారు. వారి జీతం కూడా కేవలం నెలకు 5200 మాత్రమే, ఆ జీతం కూడా గత ఆరు నెలలుగా అందకపోవడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారికి పీఎఫ్ సౌకర్యం, ఈఎస్ఐ సౌకర్యం కూడా లేదు. అతి తక్కువ జీతంతో పనిచేస్తున్న వారికి సమయానికి జీతాలు రాకపోవడంతో ఆ కార్మికుల కుటుంబాల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది, దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. తమ గోడును వినిపించడానికి సిపి గారి వద్దకు వెళదామని అనుకుంటే మధ్యలో కొంతమంది అధికారులు అడ్డుకుంటున్నట్టు తెలిసింది. పై విషయాలు ఎదురుచూస్తున్నారు.

## ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి డి ఈ ఓ .వాసంతి

హసన్ పర్తి, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త.



హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి మంగళవారం టిజిఆర్ఎస్ హసన్ పర్తి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, పాఠశాలలో విద్యార్థినిల డార్మెటరీలు, డైనింగ్ హాల్ ,క్లాస్ రూమ్స్, లైబ్రరీ , వెల్నెస్ రూమ్ ప్లే గ్రౌండ్, ను పరిశీలించారు. బాలికల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సివేజ్ సమస్యను, అడిషనల్ వాష్ రూమ్ ల గురించి సంబంధిత డి ఈ కి తెలియజేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు, సోషల్ సబ్జెక్ట్ సంబంధించిన ప్రశ్నలు అడిగారు, సమాధానాలు చెప్పిన విద్యార్థినులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ . శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ ఇందుమతి, ఇన్చార్జ్ రాజకుమారి ఇతర ఉపాధ్యాయులు సీఆర్పి రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.




## తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడండి

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

సెప్టెంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:తెలంగాణకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఇతర రాష్ట్రాల్లో చదివిన వారిని సైతం నీట్ కౌన్సిలింగ్లో స్థానికులుగా పరిగణించాలని కోరుతూ ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ తో కలిసి సచివాలయంలో సి.ఎస్ రామకృష్ణారావు ని మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూతెలంగాణ కు చెందిన కేంద్ర ప్రభుత్వ, బ్యాంకింగ్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఇతర రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ చదవగా వారిని సైతం స్థానికులుగా గుర్తించాలని వినతి పత్రం అందజేశారు. మెడికల్ ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో నాలుగేళ్ల నిబంధనలో భాగంగా ఇంటర్మీడియట్ తెలంగాణలో చదివిన వారికే స్థానికత అంశాన్ని సవరించాలని కోరారు. ఉద్యోగులు వారి సర్వీస్ రీత్యా ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న నేపథ్యంలో వారి పిల్లల్ని సైతం వివిధ రాష్ట్రాల్లో చదివిస్తారని అన్నారు.నీట్ ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు విషయంలో నాలుగేళ్ల స్థానిక అంశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విషయంలో నిబంధనలను సడలించాలని కోరారు. ఈ అభ్యర్థన పై సీఎస్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. తెలంగాణ ప్రజలకు, విద్యార్థులకు ఏ ఆపద వచ్చిన, అన్యాయం ఏది జరిగినా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ గారు, కేటీఆర్ అండగా ఉంటారని తెలిపారు.

## అప్పీల్ మేళలో అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

కృతజ్ఞతలు తెలియజేసిన కార్మిక సంఘ నాయకులు

సెప్టెంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:టీ జి ఎస్ ఆర్ టి సి వైస్ ఛాన్సర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ఆదేశానుసారం జరిగిన అప్పీల్ మేళలో వరంగల్ రీజినల్ మేనేజర్ తన వద్ద ఉన్న 15 పెండింగ్ కేసులలో 13 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం తో ఆ కుటుంబాల్లో వెలుగు నిండడంతో కుటుంబ సభ్యులందరూ రీజినల్ మేనేజర్ డి. విజయభాను కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రీజియన్ 9 డిపోలలోని కార్మికులు కొన్ని పొరపాట్ల వల్ల రిమూవల్ అయి ఉద్యోగాలు కోల్పోవడంతో డిఎం పై అధికారి అయిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ వద్ద కూడా అప్పీల్ రిజెక్ట్ కావడంతో తిరిగి రీజినల్ మేనేజర్ కు అప్పీల్ చేసుకున్న కార్మికులు రీజినల్ మేనేజర్ ని కలిసి ఉద్యోగం కోల్పోవడంతో తమ కుటుంబ పరిస్థితులను ఆర్థిక ఇబ్బందులను తెలియజేస్తూ తమ గోడును వినిపించుకున్నారు. రీజినల్ మేనేజర్ కూడా వారి కుటుంబ సభ్యులు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి చెడు అలవాట్లు మానాలని, మంచి ప్రవర్తనతో మెలగాలని, ప్రయాణికులకు ఆర్టీసీపై మంచి అభిప్రాయం కలిగే విధంగా నడుచుకోవాలని, ఆర్టీసీ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అందుకే హ్యుమానిటీ గ్రౌండ్స్ లో తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు వారికి తెలియజేశారు. ఈ విధంగా రీజినల్ మేనేజర్ వద్ద ఉన్న 15 పెండింగ్ కేసుల్లో 13 కేసులు పరిష్కరించి అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో రీజియన్ లోని కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు సి.హెచ్. జితేందర్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, సి.హెచ్. యాక స్వామి, ఉపేంద్ర చారి, జి.ఎస్. పాణి లు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా సాధికారతయే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ప్రభాతవార్త గీసు గొండ..

మహిళా సాధికారతయే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం దీని ప్రతిఫలమే మహిళా సమాఖ్య పాల డైరీ స్థాపన లీలితి రేవూరి ప్రకాష్ రెడ్డి. గీసుకొండ మండల కేంద్రంలోనిశి శ్రీ శ్రీ గార్డెన్ లో గీసుకొండ, సంగం మండలాల " ఇందిరా మహిళా ప్రాథమిక సహకార పాల ఉత్పత్తిదారుల సంఘాల ని ది సభ్యుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



హాజరై రాజకీయాలకు అతీతంగా ఈ మహిళా పాలడైరీ ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతి మహిళ ను పారిశ్రామికవేత్తగా తీర్చి దిద్ది, వారిని కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. నిజాయితీ, నిబద్ధతే పెట్టుబడిగా భావించి " పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ను దామెరలో ఏర్పాటు చేయబో తున్నామని వెల్లడించారు. మహిళలకు నైపుణ్యతను పెంచి వృత్తి వ్యాపార పరంగా శక్తివంతంగా మార్చబోతున్నామని అన్నారు. 6 మండలాల మహిళా సమాఖ్య సభ్యులందరూ కలిసి దామెరలో ఏర్పాటు చేయబోతున్న పాల డైరీ కి 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించుకోవడం, శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేసుకోవడం, ముల్కనూరు సహకార డైరీ సూచనలను సేకరించడం లాంటి దశలను పూర్తి చేసుకున్నామని తెలిపారు. దామెరలో ఏర్పాటు కాబోతున్న పాల డైరీ రాజకీయాలకు అతీతంగా మహిళల సహకారంతో ఉన్నత స్థాయిలో ఎదుగుతుందని నమ్మకాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి నీరజ, శ్రీదినివీ రామ్ రెడ్డి, డిశిలీ వరలక్ష్మి ్మ, తిశిడీ రేణుకా దేవి, జిల్లా పశు వైద్యాధికారి బాలకృష్ణ, లీలివీ రియాజుద్దీన్, ఇన్చార్జి ఎంపీడీవో పాక శ్రీనివాస్, తిశిలీ ఈశ్వర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు గట్టు రజిత మరియు మిగతా స్వయం సహాయక సంఘాలు అన్ని పాల్గొన్నాయి.

## వరంగల్ జిల్లాలోని గీసుకొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనకి

ప్రభాతవార్త, 16 సెప్టెంబర్ గీసిగొండ

వరంగల్ జిల్లాలోని గీసుకొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనకి చేసిన ఈస్ట్ జోన్ ఖీఖి దీదిశిఖి అంకిత్ కుమార్. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగములోని గీసుకొండ పోలీస్ స్టేషన్ లో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ . శ్రీ శ్రీ, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ గార్డు గౌరవ వందనము చేశారు. స్వీకరించిన ఆయన అనంతరం పరేడును పరిశీలించారు. అటుపిమ్మట సిబ్బంది కిట్టు,, ఆర్టికల్స్ను పరిశీలించి వారి విధి నిర్వహణపై ప్రశ్నించారు. తరువాత పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ఆవరణలో ఒక మొక్కను నాటారు. అదేవిధంగా మహిళా సహాయక కేంద్రము, సన్నిహిత కేంద్ర కార్యకలాపాలు ఎలా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న లాకప్ గది, రికార్డులను భద్రపరచిన విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మామునూర్ తిదిశి వెంకటేశ్వర్లు, గీసుకొండ ఇన్స్పెక్టర్ ఏ.మహేందర్, ఎస్సైలు కుమార్, అనిల్, రోహిత్ మరియు పోలీస్ స్టేషన్ పూర్తి సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లాలో పత్తి సేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

వరంగల్ బ్యూరో,16 సెప్టెంబర్, ప్రభాత వార్త

జిల్లాలో పత్తి సేకరణకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారం కలెక్టరేట్లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తికి క్వింటాల్కు కనీస మద్దతు ధర రూ.8,110గా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ ఖరీఫ్ జిల్లాలో లక్షా 81 వేల 547 ఎకరాల్లో పత్తి సాగైందని,11,85,470 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని తెలిపారు.జిల్లాలోని 4 ఏ ఎం సి లలోని 27 జిన్నింగ్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతువేదికల్లో పత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమాణీకమని, రైతులందరు తమ బ్యాంక్‌ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం, కపాస్ కిసాన్ ఆప్ లో నమోదు చేసుకునే విధంగా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా తూనికలు కొలతల అధికారి మనోహర్, సీసీఐ, విద్యుత్, రవాణా, పోలీస్ అధికారులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

### - వరంగల్ పోలీస్ కమిషనర్

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :

నేడు ప్రపంచవ్యాప్తంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి అమాయకులను మోసం చేయడంలో సైబర్ క్రైమ్ ప్రధానమైనదని దీనిని నివారించుటకు మనందరం ముఖ్యంగా యువత అప్రమత్తంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ అన్నారు. మంగళవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సైబర్‌క్రైమ్ పై ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి సిపి సన్ ప్రీత్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలకు ఎవరు పాల్పడిన చట్ట ప్రకారం శిక్షింపబడతారన్నారు. సైబర్ నేరాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ముఖ్యంగా ఇటీవల ఏఐ సాంకేతిక విధానం ఉపయోగించి సైబర్ నేరగాళ్లు అమాయకులను దోచుకుంటున్నారన్నారు. యువత అమాయకంగా ఎవరిని నమ్మడం గాని, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు లోను కాకూడదని సిపి అన్నారు. ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ ఆపదలో ఉన్నామంటూ మనకు తెలిసిన ముఖాలు తగిలించుకొని సైబర్ నేరాలకు పాల్పడడం జరుగుతుందని యువత అటువంటి వాటిని ఎదుర్కొనే విధంగా అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ మారిన ఆధునిక కాలంలో అత్యంత భయంకరమైన నేరాలు జరుగుతున్నాయని ఇందులో ముఖ్యమైనది సైబర్ క్రైమ్ చాలా ప్రమాదకరమైందని ముఖ్యంగా యువత దీనిపై అవగాహన కలిగి ఉండే విధంగా ఈ సదస్సును ఏర్పాటు చేశామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సైబర్‌క్రైమ్ ఏసీపీ కే.గిరికుమార్ వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, నార్కోటెక్ ఇన్స్పెక్టర్ సతీష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మెగాజాబ్ ఫెయిర్

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :

ట్రెనింగు, ప్లేస్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ రిక్రూట్మెంట్ కోసం సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాల మీద శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించనున్నారు. ట్రెనింగ్ ,ప్లేస్మెంట్ భౌతికశాస్త్ర విభాగపు సహకారంతో ఈ ట్రెనింగ్ ప్రోగ్రాం, మెగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్



ఉంటుందని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. 16, 18 మూడు రోజులు శిక్షణ తరగతులు తనంతరం 19న మెగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల యొక్క ఆడిటోరియంలో ఉంటుందని తెలియజేశారు. జాతీయంగా మంచి పేరున్న నిర్మాణ సంస్థ ద్వారా మొత్తం 16 కంపెనీలనే నాన్ ఐటీల ఉద్యోగులకోసం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకి రప్పిస్తున్నారు. 19వ తారీఖున జరగబోయే మెగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో ఆ 16కంపెనీల హెచ్ఆర్ మేనేజర్లు పాల్గొంటారు. అదే రోజు సెలెక్ట్ అయిన విద్యార్థులకు రిక్రూట్మెంట్ పత్రాలని అందజేస్తారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. మిగతా వివరాలు, రిజిస్ట్రేషన్ కోసం యూనివర్సిటీ యాడ్ సైన్స్ కళాశాల ట్రెనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎల్ జితేందర్ని సంప్రదించాలని వారు కోరారు. డాక్టర్ జితేందర్ టిపిఓ ఫోన్ నెంబర్ 9849673244 సంప్రదించాలని తెలిపారు.

## నీరు రాకపాయే.. గొంతు ఎండిపాయె

### -ట్రాన్స్‌ఫార్మర్ కాలడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

### -సొంత ఖర్చులతో మరామత్తు చేయించుకోవాలంటున్న

### -విద్యుత్ శాఖ అధికారులు

మరిపెడ,సెప్టెంబర్16,ప్రభాతవార్త:

మండలంలోని వెంకంపాహాడ్ గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడంతో గత వారం రోజుల నుండి నీరు లేక ప్రజల గొంతు ఎండిపోవడంతో పాటు పంటపొలాలు ఎండిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తుంటే అందుకు భిన్నంగా విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తూ ప్రజలను చిన్నచూపు చూస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థుడు తెప్పెట్ల వెంకన్నతో పాటు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి జీవనాధారమైన మూడు మంచినీటి బోర్లకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ ఫార్మర్ అగ్నికి ఆహుతివడంతో గ్రామస్తులు నీటి కోసం కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పశువులకు కూడా నీరు దొరుకక మూగజీవాలు విలవిలలాడుతున్నాయని అన్నారు. చేసేదేమి లేక అరకిలోమీటరు దూరం నుండి మహిళలు బిందెలతో నీటిని మోసుకొస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. అదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్ కింద పంటపొలాలు ఉండడంతో నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు:**

ట్రాన్స్‌ఫార్మర్ మరామత్తు చేయించాలని స్థానిక విద్యుత్ అధికారిని కొరగా వారు ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి బుష్‌లు కాలిపోయాయని వాటిని మీ సొంత ఖర్చులతో కొనుగోలు చేసి తీసుకొస్తే మరామత్తులు చేస్తానని ఖరాకండిగా చెప్పాడన్నారు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వమే మరామత్తులు చేయాలి కదా అని గ్రామస్తులు ప్రశ్నించగా ట్రాన్స్‌ఫార్మర్ మెటీరియల్ మా దగ్గర లేదని మీరే తెచ్చుకోవాలని పై అధికారులు కూడా అదే చెప్పారని తెలిపాడు. దీంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యపు సమాధానాల పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### - అధికారులు సమన్వయంగా పనిచేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ఈనెల 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. నేడు(బుధవారం) తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా



చేయాలిసిన ఏర్పాట్ల పైన మంగళవారం అదనపు కలెక్టర్ బెన్ష లోమ్‌తో కలిసి సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరెట్‌లో జరిగే ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య రానున్నారని తెలిపారు. కార్యక్రమ వివరాల గురించి అతిథికి, అలాగే ప్రోటోకాల్ ప్రకారంగా అందరికి ఇన్విటేషన్‌ను అందించాలన్నారు. జెండావిష్కరణ, గార్డ్‌ఆఫ్ ఆనర్ ఏర్పాట్లను డీసీపీ బి.రాజమహేంద్రనాయక్, వివిపి, మీడియా, అధికారులకు ఇబ్బంది కలగకుండా సీటింగ్ గ్యాలరీని ఆర్డీఓ గోపిరామ్‌ని, శానిటేషన్ నిర్వహణ సరిగ్గా ఉండాలని జనగామ మున్సిపల్ కమిషనర్‌ని, స్టేజ్‌ని అందంగా అలకరించాలని జిల్లా ఉద్యనవన శాఖ అధికారిని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖ ఎస్ఈని అలాగే ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపకశాఖ అధికారిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం డీసీపీ, ఆర్డీవో, కలెక్టరెట్ ఏఓ, తహసీల్దార్ సంబంధిత అధికారులతో కలెక్టరెట్‌లో జరుగుతున్న ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పరిశీలించారు.

# ప్రశ్నపత్రాల రూపకల్పన పకడ్బందీగా చేపట్టాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
ప్రశ్నపత్రాల రూపకల్పనలో ఖచ్చితత్వం పాటించాలని, పాఠ్యాంశాల సంపూర్ణత, విద్యార్థుల స్థాయికి తగిన కఠినత ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్, డీఈవో పింకేష్‌కుమార్ సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం (డీసీఈబి) ఆధ్వర్యంలో ఎస్.ఎ-1 ప్రశ్నాపత్రాల తయారీతో పాటు ధృవీకరణ, నిర్ధారణ విషయమై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూప్రశ్నాపత్రాల రూపకల్పనలో ఖచ్చితత్వం పాటించాలని, పాఠ్యాంశాల సంపూర్ణత, విద్యార్థుల స్థాయికి తగిన కఠినత ఉండాలని సూచించారు. రహస్యత అత్యంత ముఖ్యమన్నారు. ప్రశ్నాపత్రాల ముసాయిదా, ముద్రణ, పంపిణీ వంటి ప్రక్రియలో పూర్తిగా గోప్యత అత్యంత అవసరం అన్నారు. ప్రాథమికస్థాయిలో (1వ తరగతి నుండి 5వ తరగతి వరకు) ఉన్నత స్థాయిలో (6వ తరగతి నుండి 10వ తరగతి వరకు) పరీక్షల సజావుగా నిర్వహణకోసం నిర్ణయించిన సమయపట్టికను పాటించాలన్నారు. ఈ సమావేశంలో డీసీబీ కార్యదర్శి బి. చంద్రబాను, సహాయ కార్యదర్శి, మెరుగు రామరాజు, 32మంది విషయ నిపుణులు పాల్గొన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా విజయ డైరీ పార్లర్ల ఏర్పాటుకు కృషిచేస్తా

*బచ్చన్నపేట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని చోట్ల విజయ డైరీ పార్లర్లను ఏర్పాటుచేసి వాటి ద్వారా ఆ ప్రాంతపు దేవాలయాలకు, అంగన్వాడీలకు, హాస్టల్లకు, పాఠశాలలకు, అవసరమైన పాలు, పాల పదార్థాలు సరఫరా ఉత్పత్తులను పెంచాలని రాష్ట్ర విజయ్ పాలడైరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి



స్పష్టం చేశారు. మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని విజయ డైరీ ఫార్లర్‌ను పాల ఉత్పత్తిదారుల కమిటీ చైర్మన్ బొమ్మిన ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర విజయపాల డైరీ డెవలప్ మెంట్ చైర్మన్ అమిత్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం పలుగ్రామాల విజయపాల డైరీ సొసైటీ చైర్మన్‌లకు పాలక్యాన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయపాల ఉత్పత్తుల డైరీ రాష్ట్రంలోనే జనగామ నెంబర్‌వన్‌లో ఉందని, జనగామ జిల్లాలో బచ్చన్నపేట ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. పాడితోపాటు పంటలు పుష్కలంగా పండడానికి ఈ ప్రాంతంలో చెరువులు నింపడం లేదని, రైతులు కోరడంతో చెరువులు నింపే కార్యక్రమం చేపడతామన్నారు. దీంతోపాటుగా విజయపాల డైరీ సామర్థ్యం పెంచాలని రైతులు కోరడంతో అంచెలంచెలుగా పెంచుతామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఇక్కడ ఏర్పాటుచేసిన పార్లర్ ద్వారా మండలంలోని పాఠశాలలకు, హాస్టళ్లకు, అంగన్వాడీలకు, దేవాలయాలకు, కావలసిన నెయ్యి, పాలు, పెరుగు, పాలతో తయారుచేసిన పాలు, పదార్థాలు విక్రయాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ డైరీ ఎమ్‌డీ చంద్రశేఖర్‌రెడ్డి, జీఎం మధుసూదన్, మల్లయ్య, డిడి గోపాల్, పలు గ్రామాల డైరెక్టర్లు, పలు పార్టీల నాయకులు రైతులు పాల్గొన్నారు.

# బుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన పూజ

*చిల్పూర్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*
చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని శ్రీ





స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజను 108 బంగారు పుష్పాల పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించగా, దేవాలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకయ్య, ధర్మకర్తల మండలి వెంకటేశ్వర్లు, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోఎక్స్‌పో గోడ పత్రిక ఆవిష్కరణ

*తరిగొప్పుల, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :*
హైదరాబాదు నగరంలో ఈనెల 19 నుంచి 21 వరకు నిర్వహించే ఫోటో ప్రదర్శన పోస్టర్‌ను తరిగొప్పుల ఎస్సై గుగులోత్ శ్రీదేవి ఫోటో గ్రాఫర్స్ మండలఅధ్యక్షుడు పోలోజు రాజేష్‌తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి యాదగిరి యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి మెర్గోజు సుధాకర్, గౌరవ మండల అధ్యక్షులు నాం శ్రీనివాస్, రామ్ బ్రహ్మచారి, శ్రీకాంత్, కుమార్, అరవింద్, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త

# బదిలీపై వెళ్లుతున్న ఉపాధ్యాయుడికి ఘనసన్మానం

*తరిగొప్పుల, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*
తరిగొప్పుల మండలంలోని అబ్దుల్‌నాగారం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ పధోన్నతి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుడు బత్తిని వీరస్వామికి పాఠశాలలోని ఉపాధ్యాయులు అతడిని మంగళవారం ఘనంగా



సన్మానించారు. ముఖ్య అతిథులుగా అబ్దుల్‌నాగారం గ్రామ అభివృద్ధి ప్రధాత, తెలంగాణ సీడ్స్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి, సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీ అనేది సర్వసాధారణమని, ప్రధాన ఉపాధ్యాయుడు వీరస్వామి వృత్తిని ఎంతో అంకితభావంతో నిర్వర్తించి సుదీర్ఘకాలంగా పాఠశాలలో పనిచేసి, విద్యార్థుల ప్రేమానురాగాలను, తల్లిదండ్రుల మన్ననలను పొందారని, పాఠశాలకు ఎనలేని సేవల చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సుజాత, స్వరూప, లిల్లీ మేరీ, సంతోష్‌కుమార్, సుదర్శన్ బాబు, ఖాదర్‌పాషా, రాజు, మధు, విద్యార్థుల తల్లిదండ్రులు మూల మహేష్, సుధాకర్, శైలజ, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవా సమావేశం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :*
ప్రభుత్వ ఆదేశం ప్రకారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా మండల ప్రత్యేక అధికారి కె.అంబికా సోని అధ్యక్షతన ఈనెల 17నుండి అక్టోబర్2 వరకు వివిధ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా శాస్తనారి స్వస్త పరివార్ అభియాన్, పోషణ్ అభియాన్, స్వచ్ఛతా హి సేవా రోజువారీ కార్యకలాపాలు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన రోజువారీ లక్ష్యాలపై చర్చించారు. సమావేశంలో ఎంపీడీఓ ఆర్.మమతా భాయ్, ఎంపీఓ మల్లికార్జున్, వైద్యఅధికారి సృజన, ఏఈ(పీఆర్) రంజిత్, ఏఈ(ఆర్‌డబ్ల్యుఎస్), పశువైద్య వైద్యులు, మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి, ఇతర అధికారులు, మండల పంచాయతీ కార్యదర్శులు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అయ్యా మా అన్నదాతలకు యూరియా తిప్పలు తప్పవా

### -క్యూలైన్లో పడిపోయిన అన్నదాత

*నల్లబెల్లి, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)*

అయ్యా మాకు ఎంతకాలం ఈ యూరియా తిప్పలు ఆరుకాలం వ్యవసాయం కోసం యూరియా తిప్పలు పడవలసిందేనా మా తిప్పలు తప్పేది ఎప్పుడు సజావుగా యవుసం చేసుకునేది ఎప్పుడు అంటూ రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్న సంఘటన మండలంలోని ప్రతి గ్రామంలో చోటు చేసుకుంటుంది. మండలంలోని మేడపెల్లి రాంపూర్ జంట గ్రామాల రైతు వేదికలో యూరియా బస్తాలు వచ్చాయని తెలుసుకున్న రైతులు టోకెన్ల కోసం సోమవారం రాత్రి 11 గంటల నుండి మంగళవారం ఉదయం వరకు క్యూలైన్లో పడిగాపులు కలిశారు. ఉదయము టోకెన్ల సిస్టం ప్రారంభమైందని తెలుసుకోవడంతో అన్నదాత ఒకేసారిగా రైతు వేదిక వద్ద గుంపుగా వెళ్లి యూరియా కోసం ఎగబడ్డారు దీంతో కాసంత తొక్కిసలాట జరిగినట్లు స్థానిక రైతులు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఒక రైతు కింద పడిపోగా గాయాలైనట్లు తెలిసింది. తోటి అన్నదాతలు కింద పడిపోయిన రైతును అక్కున చేర్చుకొని పక్కన కూర్చోబెట్టారు. అనంతరం





ఆగ్రహం చెందిన అన్నదాతలు ఇటు ఆరుకాలం వ్యవసాయం ఎలా చేసుకోవాలి ఇటు యూరియా బస్తాల కోసం రోజులకొద్దీ అగజాట్లు పడాలని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి నుండి తెల్లవారే దాకా క్యూ లైన్ లో ఉన్నప్పటికీ చాలామంది రైతులకు యూరియా బస్తాలు గురకపోవడంతో నిరాశ చెంది ప్రభుత్వాన్ని తీవ్రంగా దూషిస్తూ వెనుతిరిగారు. ప్రజా ప్రతినిధులు వ్యవసాయ అధికారులతో రైతు సమస్యలపై సమీక్ష నిర్వహించాల్సింది పోయి పరిపాలనను సైతం గాలికి వదిలేసారని రైతన్నలు వాపోయారు. యూరియా బస్తాలు సొసైటీలకు, ఎరువుల షాపులకు వస్తాయని తెలిసినప్పుడల్లా వాటికోసం పడిగాపు కావాల్సిన దుస్థితి నెలకొందని. ఒక బస్తా యూరియా దొరికిందంటే మరో యూరియా బస్తా కావాలంటే వారం రోజుల నుండి పది రోజుల వరకు ఎదురు చూడాల్సిందే అని రైతన్నలు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు. ప్రభుత్వం, వ్యవసాయ శాఖ మంత్రి ఈ సమస్య పరిష్కారం కోసం సమీక్షా సమావేశాలు నిర్వహించి రైతన్నలకు యూరియా డి ఏ పి బస్తాలను అందుబాటులో ఉంచి ఈ యూరియా కష్టాల నుండి గట్టెక్కించాలని అన్నదాతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. యూరియా కొరత సమస్యపై రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా లేనట్టా అని ప్రజా పాలన అంటే ఇదేనా మార్పు అంటే ఇదేనా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు.

# మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి: టిడివివి

*నల్లబెల్లి, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)*

నెల నెల జీతం సరిగా రాక ఆర్థిక ఇబ్బందులతో సతమతమై ఆవేదన వ్యక్తం చేస్తూ ఆత్మహత్యకు పాల్పడి అకాల మరణం చెందిన పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ ఏలేటి సోమిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రాన్ని అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల అధికారి కార్యాలయంలో పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తూ నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకోవడం విచారాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏలేటి సోమిరెడ్డి కుటుంబం ఇంటి పెద్ద దిక్కున కోల్పోయిందని మృతుడు సోమిరెడ్డి కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ కొలువును కల్పించడంతోపాటు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రతినెల క్రమం తప్పకుండా ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని ఆయన కోరారు. వీరి వెంట ధారా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పరిరక్షణ దినోత్సవం





*నర్సంపేట, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)*

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ(ప్రపంచ) ఓజోన్ పరిరక్షణ దినోత్సవం, సెప్టెంబర్16" సందర్భంగా స్థానిక "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న పర్యావరణ వేత్త, వన ప్రేమి అయిన "గోకా రామస్వామి" బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ కొరకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మన భూమి మీద నివసిస్తున్నాం అంటే కారణం ఓజోన్ పొర. అది మనల్ని అధిక వేడి నుండి, వాతావరణం నుండి కాపాడుతుంది. అటువంటి ఓజోన్ పొర ఇప్పుడు ఆవిరి అవుతోంది. దానిని కాపాడితేనే మనం జీవించగలం, మానవ మనుగడ సాధ్యం అని. అందు కొరకు చెట్లు పెంచి కాలుష్యాన్ని తగ్గిస్తేనే అది సాధ్యం అని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు కాంతారావు మాట్లాడుతూ జీవరాశి రక్షణ కవచం గా ఉన్న ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదీ అని తెలిపారు. స్వయంకృషి సంస్థ నిర్వాహకులు "బెజ్జంకి ప్రభాకర్" బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ భూమికి రక్షణ కవచం గా వాతావరణం లో ఉన్న ఓజోన్ పొరను సమాజం లోని ప్రతీ ఒక్కరూ పరిరక్షి ంచుకోవడానికి కృషి చేయాలని తెలిపారు. వాతావరణం లోని ఓజోన్ పొర దెబ్బ తింటే ప్రమాదకరమైన అతి నీల లోహిత కిరణాలు వాతావరణం లో ప్రసరించి ప్రజలను అనారోగ్యాలకు గురి చేస్తుందని తెలియజేశారు. భూమి పై జీవం కొరకు రక్షి ంచుకోవాలని అన్నారు. అందు కొరకు పచ్చని చెట్లు పెంచి, ప్రకృతి ని కాపాడే చర్యలను చేపట్టాలని తెలిపారు. కార్యక్రమం లో సోషల్ టీచర్ రవి మాట్లాడుతూ ఇంటి పై కప్పు దెబ్బ తింటే ఇంటికి నష్టం. ఓజోన్ పొర దెబ్బ తింటే ఈ పుడమి (భూమి) కే నష్టం అని అన్నారు. కాలుష్యాన్ని నివారించండి ఓజోన్ పొరను పరిరక్షి ంచండి అని తెలిపారు. కార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

# ఘనంగా రామానంద్ జన్మదిన వేడుకలు

*నర్సంపేట, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)*


నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌరవ నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పెండెం కట్టయ్య రాజకీయ వారసుడు యంగ్ లీడర్ పెండెం రామానంద్ పుట్టినరోజు సందర్భంగా నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పేరు మీదు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, నర్సంపేట పట్టణ 30వ వార్డు యూత్ అధ్యక్షుడు గద్ద అఖిల్ పాడించిన పాటను



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**



## ఎట్టకేలకు సోషల్ ఉపాధ్యాయుని నియామకం

### -వార్తా కథనంతో కదిలిన ప్రభుత్వ యంత్రాంగం

### -రంగాపూర్ పాఠశాలకు సోషల్ ఉపాధ్యాయుడు రాక

*నల్లబెల్లి సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)*





మండలంలోని రంగాపురం ప్రభుత్వ పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థులకు సిలబస్ కావడంలేదని ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న విద్యార్థి సంఘాలు ప్రభాతవార్త దృష్టికి తీసుకురా వడం తో పాటు స్థానిక మండల విద్యాధికారి అనురాధకు వినతి పత్రాన్ని అందజేశారు కథనాన్ని వార్తాపత్రిక ఈనెల 09 సోషల్ ఉపాధ్యాయుని నియమించాలి అంటూ ప్రచురితం చేసిన విషయం విధితమే. ఈ కథనంతో కదిలిన ప్రభుత్వ యంత్రాంగం జిల్లా విద్యాధికారి ఆదేశానుసారము స్థానిక మండల విద్యాధికారి అనురాధ శనిగరం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న అన్న మహేందర్ అనే సోషల్ ఉపాధ్యాయుని రంగాపురం ప్రభుత్వ పాఠశా లకు కేటాయించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు మా పాఠశాలకు సోషల్ ఉపాధ్యాయుడు వచ్చాడని విద్యార్థులు హర్షం చేశారు. ఉపాధ్యాయుని రాక కోసం కృషిచేసిన తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య తో పాటు కథనాన్ని ప్రచురితం చేసిన ప్రభాతవార్తను మండల ప్రజలు విద్యార్థులు అభినందించారు.

## సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)*



రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి స్వాగతం పలికి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంగా ఉండాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)*

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్య భారిన పడవద్దన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పగిలిన పెంకులు, సీసీలు, కొబ్బరి చిప్పలు, టైరు ముక్కలు లేకుండా పోవాలన్నారు. స్నేహ కార్యక్రమంలో భాగంగా 13 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల ఆడపిల్లలను గుర్తించి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. చిన్న పిల్లలకు బాల్య వివాహాలు జరిపితే అనారోగ్య భారిన పడుతారన్నారు. స్వచ్‌నారీ, శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుందన్నారు. సిబ్బంది గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించా లన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాకేష్, భరత్‌కుమార్, పృథ్వీరాజ్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఎల్టీ స్వప్న, ఏఎన్ఎంలు కత్తి సరస్వతి, రజిత, ప్రభావతి, విజయలక్ష్మి, బుజ్జమ్మ కోమల, ఆశా కార్యకర్తలు సరళ, సునిత, నిర్మళ, శారద పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# మాతమార్పిడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

=విచారణ చేపట్టిన మానవ హక్కుల వేదిక

భూపాలపల్లి, సెప్టెంబర్16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరుగుతున్న మాతమార్పిడి వ్యవహారంలో పలు వరుస కథనాలకు స్పందించిన మానవ హక్కుల వేదిక మంగళవారం విచారణ చేపట్టింది. హాస్టల్ బాలికలను బలవంతంగా ఎటువంటి అనుమతి లేకుండా మత ప్రచారం కోసం తీసుకుపోగా ఈ విషయం జిల్లా కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో మంగళవారం మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అద్దునూరి యాదగిరి, కార్యదర్శి కర్ణాటకపు సమ్మయ్య లు వాస్తవాలను సేకరించారు. పట్టణంలోని ఎస్సీ హాస్టల్ బాలికలు, వార్డెన్ నుండి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12 సాయంత్రం రేచల్ అనే మహిళ ఎవరి అనుమతి తీసుకోకుండా ఎస్సీ హాస్టల్ లోపలికి వచ్చి ఇవాళ బైబిల్ రీడింగ్ ఉందని రావాలని అడుగగా, తాము రామని వార్డెన్ మేడం లేదని బదులిచ్చారు. అంతే కాకుండా వాచ్‌మెన్ సైతం పంపించమని చెప్పినా, వార్డెన్ అనుమతి తీసకున్నామని నమ్మబలికి తీసుకుపోవటం



జరిగిందన్నారు. బీసీ హాస్టల్‌కు లీనా అనే మహిళ మోటివేషన్ క్లాసులు ఉన్నాయని, వార్డెన్ మాదవి జ్వరంతో మరో గదిలో విశ్రాంతి తీసుకుంటుండగా తీసుకుపోయారన్నారు. తెల్లవారి పిల్లలను అడుగగా మిమ్మల్ని తీసుకుపోయి ఏమి మాట్లాడరని మాదవి వార్డెన్ ప్రశ్నించటంతో పాటు అపరిచిత వ్యక్తులు వచ్చి మత్తు, డ్రగ్స్ వంటి పదార్థాలు ఇచ్చే అవకాశం ఉందని హెచ్చరించటం జరిగిందని తెలిపారు. గంగారం మోడల్ స్కూల్‌లో 10వ తరగతి పిల్లలను సదానందం టీచర్ పేరుతో ఫోన్ చేసి సైన్స్ ఫేర్ క్లాసులు ఉన్నాయని, భూపాలపల్లికి రావాలని చెప్పగా నిజమని నమ్మి ముగ్గురు పిల్లలను పంపించి నట్లు తల్లిదండ్రులు తెలిపినట్లు వివరించారు. రాత్రి పిల్లలను పంపకపోవటంతో ఎవరైతే ఫోన్ చేశారో వారికి ఫోన్ చేయగా నాట్ రీచబుల్ రాగా, సదా నందంకు పోన్ చేస్తే తాను ఫోన్ చేసి మాట్లాడ లేదని సమాచారం ఇచ్చినట్లు గుర్తించామన్నారు. తల్లి దండ్రులు, ప్రిన్సిపాల్ పోలీసులకు పిర్యాదు చేయగా వారు ఆరా తీసి వారిని ఉంచిన చోటు నుంచి పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించటం జరిగిందన్నారు. ఒక పథకం ప్రకారం మత ప్రచారంలో భాగంగా తరగతులు నిర్వహిస్తున్న ప్రదేశానికి కొంత మంది పిల్లలను పలు మార్గాల్లో తీసుకుపోయినందున తక్షణమే పోలీసులు స్పందించి విచారణ చేపట్టాల్సి ఉండగా అటువంటి చర్యలు తీసుకోక పోవటం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మానవ హక్కుల వేదిక నాయకులు అన్నారు. ఇప్పటికైనా ఈ వ్యవ హారంలో ఉన్నతాధికారులు స్పందించి కారకులైన వారిని గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు.

## బతుకమ్మ ఆడే స్థలాల పరిశీలన

భూపాలపల్లి, సెప్టెంబర్16, ప్రభాతవార్త



భూపాలపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని ఆడే ప్రదేశాలను మంగళవారం కమిషనర్ బిర్రు శ్రీనివాస్ పరిశీలించారు. పురపాలక సంఘం పరిధిలోని పుల్లూరి రామయ్యపల్లి, మహబూబ్‌పల్లి, భాస్కర్‌గడ్డ, వేశాలపల్లిలలో బతుకమ్మ ఆడే ప్రదేశాలను పరిశీలన చేయటం జరిగింది. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బతుకమ్మ ఆడు స్థలాల్లో ప్రజలకు సమకూర్చాల్సిన అవసరాల గురించి సంబంధిత ఉద్యోగులకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మానస, సానిటరీ ఇన్స్‌పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ సమగ్రాభివృద్ధికై అంగన్వాడి టీచర్లకు అవగాహన..

మహదేవపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ రాధికా రెడ్డి



**మహదేవపూర్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త** మహిళా శిశు సంక్షేమ శాఖ కమీషనర్ ఆదేశానుసారం మహదేవపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 15 నుండి 18వరకు ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్ వాడీ టీచర్ ల మండలాలకు సంబంధించిన వారికి పోషణ్ని పఢాయి భీ కార్యక్రమంలో భాగంగా టీచర్స్ అందరికి రెండు బ్యాచ్లుగా చేసి ఒకటి ప్రాజెక్ట్ కార్యాలయం నందు, 2 వ బ్యాచ్ రైతు వేదిక నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశ్యం పోషణ, ఆరోగ్యం, ప్రీస్కూల్ విద్యా 05 సం లోపు పిల్లలలో మెదడు అభివృద్ధి 85!!. జరుగుతుందన్నారు. కావున తల్లులలో పిల్లలకు సంపూర్ణ సమగ్రమైన అభివృద్ధి జరగాడానికి, ఏరకంగా నిర్వహించాలని టీచర్లకు అవగాహన కల్పించడమైనైనదన్నారు. అంగన్ వాడీకేంద్రాలలో ప్రీస్కూల్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడానికి 4 కార్నర్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు కృత్యాల ద్వారా శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగ, తన సృజనాత్మకత అభివృద్దులు జరిగేలా ప్రణాళికల ద్వారా చేయడానికి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహదేవపూర్ సీడీపీఓ రాధికారెడ్డి, సూపర్ వైజర్స్ శివరాణి, రమాదేవి, వీణ, నాగారాణి, భాగ్యలక్ష్మి, పోషణ అభియాన్ స్వప్న, రఘువీర్, అంగన్ వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత...

-దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

-ఆదేశాలు జారీ చేసిన పోలీస్, ఇరిగేషన్ అధికారులు...

**కాళేశ్వరం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్, ఇరిగేషన్ శాఖ అధికారులు సూచించారు. ఎగువన ఎల్లంపల్లి, కడెం ప్రాజెక్టుల గేట్లు ఎత్తి సుమారు 5లక్షల నుండి ఆరు లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలడంతో నది పరివాహక ప్రాంతంలో వరద ఉధృతి ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. కావున దిగువ ప్రాంతాలైనటువంటి కాళేశ్వరం, మహదేవపూర్, పలిమెల ప్రాంతాల ప్రజలు మత్స్యకారులు, పశువులు, గొర్రెల, కాపర్లు బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని పోలీస్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు సూచించారు.

## శోభయమానంగా ఉత్సవమూర్తుల పల్లకి సేవ..

-వైభవంగా జరిగిన ఉట్టి కొట్టు వేడుక

-హాజరైన గ్రామస్థులు, భక్తజనం..



**కాళేశ్వరం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త** మహదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క అనుబంధ దేవా లయమైన శ్రీరామాలయంలో గోకులాష్టమి సందర్భంగా ఉత్సవ మూర్తుల పల్లకి సేవ శోభయమానంగా నిర్వహించారు. రామాలయం నుండి బయలుదేరి గ్రామంలోని పలు వీధుల గుండా భక్తుల సంకీర్తనలతో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వైభవంగా ఉట్టి కొట్టు వేడుక గ్రామస్తులతో కోలాహలంగా జరిపారు. శ్రీకాళేశ్వర-ముక్తీశ్వర దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.మహేష్, అర్చకులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, భక్తులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## వార్డెన్ రామ్ గోపాల్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలి..

-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నవరామ్ నాయక్



**మహముత్తారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొల్లబుద్దారం ప్రభుత్వ ఎస్టీ హాస్టల్ విద్యార్థులు కరెంట్ షాక్‌కు గురైన సంఘటనలో ఆ హాస్టల్ వార్డెన్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు నవరామ్ నాయక్ మంగళవారం డిమాండ్ చేశారు. అకారణంగా తొమ్మిదో తరగతి చదువుతున్న పిల్లలను కరెంటుతో ప్రమాదం ఉన్నదని తెలిసి కూడా చెట్ల కొమ్మలను నరికించడం సరికాదని, దీనిపై ఉన్నత అధికారులు వార్డెన్‌పై వెంటనే చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాలోత్ నవరామ్ నాయక్ డిమాండ్ చేసారు. విద్యుత్ షాక్‌కు గురైన విద్యార్థులకు ప్రైవేటు హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం అందించాలన్నారు. లేనియెడల లంబాడి హక్కుల పోరాట సమితి నుండి జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## నిధుల లేమితో పనులను చేయలేం..!

-ఎంపీడిఓ శ్రీనివాస రావుకు పంచాయతీ క్యాదర్శుల వినతి



**మహముత్తారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలో విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ క్యాదర్శులు నిధుల లేమితో అభివృద్ధి కార్యక్రమాలు చేయలేమని మహముత్తారం ఎంపీడీఓ శ్రీనివాస రావుకు పంచాయతీ కార్యదర్శులు కుయుక్తంగా వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బతుకమ్మ, దసరా పండగ నిర్వహణకు సంబంధించి గ్రామాల్లో లైటింగ్ అరెంజ్‌మెంట్స్, శానిటేషన్, బతుకమ్మ స్థల లెవలింగ్ వంటి పనుల వ్యయాలతో కూడి ఉన్నదని అన్నారు. ఇందుకు గాను గ్రామ పంచాయతీలలో తగినంత బడ్జెట్ లేదన్నారు. కావున ఇట్టి నివేదికను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తూ వీటి నిర్వహణకు గాను నిధులు సమకూర్చాలని వినతిలో పేర్కొన్నట్లు వెల్లడించారు. వినతిని అందించిన వారిలో మహముత్తారం మండల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## రేపు రక్తదాన శిబిరం..

కాటారం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త



ఈనెల 17న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కాటారం బీజేపీ మండల పార్టీ ఆధ్వర్యంలో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కాటారంలోని వారి నివాసంలో రేపు రక్తదాన శిబిరం కార్యక్రమం ఉంటుందని, ఐదు మండలాల బీజేపీ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంకి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి పాల్గొంటారని బిజెపి కాటారం మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ తెలిపారు.

## సాయుధ పోరాటాలతోనే వెట్టిచాకిరి విముక్తి

**గార్ల, సెప్టెంబర్16,ప్రభాతవార్త:**
కమ్యూనిస్టుల సాయుధ పోరాటంతోనే తెలంగాణ ప్రజలకు వెట్టిచాకిరి విముక్తి కలిగిందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలో జంపాల వెంకన్న అధ్యక్షతన వార్షికోత్సవ సభను



ఏర్పాటు చేయగా సీపిఐ సీనియర్ నాయకులు పొతుల నర్సింహారావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన, దేశ్ముఖ్ల రాక్షస పీడన నుండి నాటి తెలంగాణను విముక్తి చేయడానికి సిపిఐ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి, ముగ్దుం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డిల నాయకత్వంలో సాగిన పోరాటంలో 4వేల మంది కార్యకర్తల త్యాగాలతో లక్షల ఎకరాల భూమిని పంచి వేల గ్రామాలను విముక్తి చేసి నిజాంను తరిమికొట్టిన విరోచిత పోరాటం అన్నారు. నేడు బిజెపి పార్టీ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింలుగా విడదీస్తూ పోల్చుతుందన్నారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధులు తోడేటి కొమురయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, మండలపార్టీ అధ్యక్షుడు టీకే లక్ష్మణ్, నాగేశ్వరరావు, అన్నం శ్రీనివాసరావు, కత్తి సత్యం, బిక్షమయ్య, ఉమామహేశ్వరరరావు, లింగయ్య, హరి, శ్రీనివాస్, రమేష్, వీరన్న, భీముడు, పిచ్చయ్య, సక్రు, శ్రీను, సింగు రమేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

**గార్ల, సెప్టెంబర్16,ప్రభాతవార్త:**
ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 25,26 తేదీల్లో సూర్యాపేట జిల్లా కోదాడలో నిర్వహించం జరుగుతుందని



ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి ఇర్రి రవి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతుల్లో నిర్మాణం, పనివిదానంపై బండారి ఐలయ్య, జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై వేములపల్లి వెంకట్రామయ్య, జాతీయోద్యమంలో యువకుల పాత్రపై మధు, నిరుద్యోగుల సమస్యపై గౌని ఐలయ్య, మతం, ఫాసిజంపై అంబటి నాగయ్యలు ప్రసంగిస్తారని యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరారు.

## పట్టాపుస్తకం లేని రైతులకు యూరియా పంపిణి చేయాలి

**బయ్యారం, సెప్టెంబర్16,ప్రభాతవార్త:**
బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో గిరిజన, గిరిజనేతర రైతుల సాగుభూములకు పట్టాదారు పాస్పుస్తకాలు లేవని సొసైటి నిర్వహకులు, వ్యవసాయ అధికారులు, పట్టాపుస్తకం లేని రైతులకు యూరియా ఇవ్వడం లేదని బాలాజిపేట రైతులు మంగళవారం తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తమకు యూరియా పంపిణీ చేసి పంటలను ఆదుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దారు నాగరాజుకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్రెడ్డి, కోడి శ్రీనివాస్, రామనాథం, లకావత్ వెంకన్న, సత్యం, శ్రీనివాస్, యాలాద్రి, పెద్దశ్రీను, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కుంగిన కల్వర్టును సందర్శించిన పంచాయతీరాజ్ అధికారులు

**బయ్యారం, సెప్టెంబర్16,ప్రభాతవార్త:**
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని భీమ్లాతండా,



కంబాలపల్లి వెళ్లే మార్గమధ్యలో కొత్తూరు సమీపంలో ఉన్న కల్వర్టు రోడ్డు భూమిలోకి పూర్తిగా కుంగిపోయింది. దీంతో అటువైపుగా వెళ్లే పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. సంఘటనా ప్రాంతాన్ని మంగళవారం పంచాయతీరాజ్ ఈఈ విద్యాసాగర్, డిఈ వాసు, ఏఈ అనిల్ పరిశీలించి మరామత్తులు సత్వరమే చేపట్టి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మధుకర్రెడ్డి, రమేష్, బిక్షం, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు టీవి బహుకరణ

**చిన్నగూడూరు, సెప్టెంబర్16,ప్రభాతవార్త:**
మండలంలోని మంగోలిగూడెం ప్రభుత్వ పాఠశాలకు అదే గ్రామానికి



చెందిన లకావత్ రాములు 55ఇంచుల టీవిని పాఠశాల ఉపాద్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల ఎంఈవో రవికుమార్ టీవిని ప్రారంభించి టీవిని బహుకరించిన రాములు ను అభినందించారు. ఇలాంటి వారిని స్పూర్తిగా తీసుకొని మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయుల బృందం, రాఘవులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపై వదిలేయెద్దు

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్16, ప్రభాతవార్త:**
మహబూబాబాద్ పట్టణంలో పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపై విచ్చలవిడిగా వదిలేయెద్దని మున్సిపల్ కమిషనర్ రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. పశువులను రోడ్లపై వదిలేయడం ద్వారా వాటి వల్ల ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. పట్టణ ప్రజల పిర్యాదు చేశారని ఐదు రోజుల లోపు ఎవరి పశువులను వారు తమ స్వాదీనంలో ఉంచుకొని పెంచుకోవాలని సూచించారు. లేనియెడల అట్టి పశువులను పురపాలక సంఘం స్వాదీనం చేసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.





మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## మానుకోట రైల్వే స్టేషన్లో నాల్గవ ప్లాట్ఫారం నిర్మంచాలి

### -రైల్వే అధికారులకు వినతిపత్రాలు అందించిన ఆయా పార్టీల నాయకులు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో నాల్గవ లైన్కు ప్లాట్ఫారం నిర్మించాలని, నూతన రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని, రైల్వే ఓవర్బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. వీరి ఆందోళనకు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య




మురళీనాయక్ సంఘీభావం తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ మేరకు మహబూబాబాద్ పర్యటనకు వచ్చిన రైల్వే సెఫ్టీ కమిషనర్, డిఆర్ఎంకు సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్లీడర్ బి.అజయ్సారథి రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ముఖ్యంగా కొత్తబజార్ వైపు ప్రయాణికులకు ప్లాట్ఫాం లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నూతన ప్లాట్ఫాం నిర్మించాలన్నారు. అదేవిధంగా నూతన ఎక్స్ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని, ఎక్స్ప్రెస్ రైళ్లలో బోగిలను పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అండర్పాస్లను మరామత్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**-బిజెపి ఆధ్వర్యంలో..**
మహబూబాబాద్ రైల్వేస్టేషన్లోని నాల్గవ ప్లాట్పాం త్వరగా పూర్తిచేయాలని కోరుతూ మానుకోటకు వచ్చిన రైల్వే సెఫ్టి కమిషన్, డిఆర్ఎంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు శ్యాంసుందర్ మాట్లాడుతూ ఢిల్లీ, జైపూర్ వెళ్లే మార్గంలో మహబూబాబాద్లో రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలన్నారు. ఇతర రైల్వే అభివృద్ధి పనులను సత్వరమే పూర్తిచేయాలని కోరారు. స్పందించిన అధికారులు త్వరలోనే పనులు పూర్తి అవుతాయన్నారు. ఆయన వెంట బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి రైతుకు యూరియా అందేలా చర్యలు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవల్ టోప్పో

నర్సింహులపేట,సెప్టెంబర్16 ప్రభాత వార్త

ప్రతి రైతుకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవల్



టోప్పో నర్సింహులపేట మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ కు మంగళవారం సూచించారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా యూరియా అమ్మకాలను రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని,యూరియా పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని,వచ్చిన రైతులకు నీడ మరియు మంచినీటి వసతులు కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక ఎంపీడీవో రాధిక,డిప్యూటీ తహసిల్దార్ సుధాకర్,వ్యవసాయ శాఖ ఏఈవోలు తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి....

తొర్రూరు సెప్టెంబర్ 16 ప్రభాతవా

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని టీ జి ఎస్ ఆర్ టి సి బీసీ ఉద్యోగుల సంఘం వరంగల్ రీజియన్ అధ్యక్షులు గొలనకొండ వేణు, రీజియన్ కార్యదర్శి మాదారపు సాంబయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట టీజీఎస్ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం డిపో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆర్టీసీ సంస్థలో బీసీ ఉద్యోగులంతా ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. బీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంస్థ అధికారులు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు... ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం, వేతన సవరణలు, కొత్త బస్సుల కొనుగోలు, యూనియన్ల పునరుద్ధరణ తదితర డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. ఆర్టీసీ సిబ్బందికిప్రభుత్వ ఉద్యోగులతో సమానమైన వేతనాలు అందించాలని, రెండు పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, వచ్చే పీఆర్సీలో ఆర్టీసీ కార్మికులను చేర్చాలన్నారు. ఆర్టీసీ బస్సులను ఆధునికరించాలని కోరారు. బీసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక...టీజీఎస్ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షురాలిగా గన్నోజు శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా శనిగరం వెంకన్న , వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిట్యాల వనజ, వర్దెల్లి యాకయ్య, ఉపాధ్యక్షులుగా సింగారపు యాకన్న, చింతం రమేష్ కుమార్, ప్రధాన సలహాదారులుగా సుధగాని మల్లికార్జున్, దీకొండ వెంకటయ్య, బండారి వీరస్వామి, ఎంకే రావు, గడల రమేష్, గ్యారేజీ సెక్రటరీగా గట్టు భాస్కర్, జాయింట్ సెక్రటరీలు రావుల సత్తయ్య, పసులేటి నిర్మల, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీరాముల స్వప్న, మేడి రాజు, సహాయ కార్యదర్శి టి. ధనుంజయ్, ప్రచార కార్యదర్శి ఆర్. కవిత, మీడియా కార్యదర్శి మారిపెల్లి గోపి, కోశాధికారి కమ్మగాని సంపత్ కుమార్ మరియు కమిటీ మెంబర్లుగా ఎం. వెంకన్న, జేకే. చారి, ఏ. రవీందర్, జి. ఉమ, వి. రాజేశ్వరి, ఏ. విశ్వతేజ, కే. అరవింద్, జే. మాధవి, ఎన్. సతీష్, పి. సుధీర్ తదితరులు ఎన్నికయ్యారు .



# డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోను డే వేడుకలు....

తొర్రూరు సెప్టెంబర్ 16 ప్రభాతవా

డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో మంగళవారం ప్రపంచ ఓజోన్ డే వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రాములు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ వాసం శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా



తీసుకొని విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచు కోవాలని అన్నారు. కాలుష్యం నానాటికి పెరిగిపోతున్నదంతో ఓజోన్ పొర క్రమక్రమంగా దెబ్బతింటుందన్నారు. ఏసీలు రిఫ్రిజిరేటర్ల నుంచి వెలువడే క్లోరో ఫ్లోరో కార్బన్లతో ఓజోన్ పొర మరింత సన్నగిల్లుతుంది అన్నారు. ఓజోన్ పొరకు రంధ్రాలు ఏర్పడితే సూర్యుడి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు నేరుగా భూమి పడి జంతువులకు మానవులకు మొక్కలకు ఎంతో నష్టం వాటిల్లుతున్నారు. తద్వారా మానవాళి మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందన్నారు. దీనిని అధిగమించడానికి విరివిగా మొక్కలు నాటిని వాటితో సంరక్షి ంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం కెరియర్ గైడెన్స్ పై పిపిటి ద్వారా విద్యార్థులకు పలు సలహాలు సూచనలు అందించారు. చదువుకున్న వయసులో జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష ్యసాధనకు నిరంతరం శ్రమించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వి. శాంతి కుమార్, డాక్టర్ అంజుమ్ ఆరా, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ సుజాత, రవీందర్ రెడ్డి, డాక్టర్ సునీల్, శ్రీనివాస్, కృష్ణవేణి, వెంకన్న అధ్యాపక ఇతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

తొర్రూర్ సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు మండలంలోని అరిపిరాల,అమ్మాపురం, తొర్రూర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన పోరాట యోధుల స్మారక స్థూపాలకు సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆ కుటుంబాలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి. విజయ సారథి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు ప ఈనెల 10 నుండి 17వ తేదీ వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొనని బిజెపి పార్టీ సాయుధ పోరాటల గురించి మాట్లాడడం సిగ్గుచేటని బిజెపి చరిత్రను వక్రీకరించడం బాధాకరమని అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఓమా బిక్షపతి,బందు మహేందర్, ఐలయ్య,లక్ష ్మణ్,కిరణ్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# హమాలి సంఘం మండల అధ్యక్షునిగా మల్లేశం

నర్సింహులపేట, సెప్టెంబర్16, ప్రభాత వార్త

హమాలి సంఘం నూతన మండల కమిటీని మంగళవారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో ఎన్నుకున్నారు అధ్యక్షునిగా



సూరబోయిన మల్లేష్ ఉపాధ్యక్షుడిగా సూరబోయిన వీరన్న ప్రధాన కార్యదర్శిగా రావుల యాకయ్య సహాయ కార్యదర్శిగా కోడి సంపదను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మల్లేష్ మాట్లాడుతూ తన ఎంపికకు కృషిచేసిన చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ హమాలి సంఘ కార్మిక సమస్యల పరిష్కార సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ హమాలీ సంఘం ప్రధాన కార్యదర్శి నాగన్న సిఐటియు మండల నాయకుడు మోహన్ హమాలీ సంఘం నాయకులు రావుల ఉప్పలయ్య రామచంద్రు యాకయ్య నగేష్ యాకయ్య మల్లయ్య శీను తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రానిస్తే బంగారు భవిష్యత్తు ఎంఈఓ రాందాస్

నెల్లికుదురు,సెప్టెంబర్ 16,ప్రభాతవా

క్రీడల్లో రాణించిన వారికి విద్యా ఉద్యోగ అవకాశాలు లభించి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంఈఓ రాందాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 17 సంవత్సరాల విభాగాల్లో బాల బాలికలకు వేరువేరుగా కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు ఈ క్రీడల్లో మొత్తం 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు 14 సంవత్సరాల విభాగం పోటీల్లో 36 మందిని 17 సంవత్సరాలు విభాగాల్లో కబడ్డీ కోకో వాలీబాల్ పోటీల్లో మొత్తం 36 మందిని మండల స్థాయి నుంచి మొత్తం 72 మంది క్రీడాకారులను జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు జోనల్ స్థాయి పోటీలు త్వరలో నిర్వహించబడును నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎంలు ఎం రవి వాణిశ్రీ ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ సత్యనారాయణ కేసముద్రం జోన్ సెక్రటరీ హిమాం సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్ ఐలయ్య పీడీలు ప్రవీణ్ శ్రీనివాస్ వనిత ఉపాధ్యాయ సంఘాల నాయకులు కొత్త నరసింహారెడ్డి రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు






## పెంచిన జీతాన్ని కుదించడం సరైందికాదు

కొత్తగూడ సెప్టెంబర్ 16 (ప్రభాత వార్త

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ లో పనిచేస్తున్న కంటింజెంట్ వర్కర్ల జీతాలను 16 వేల నుండి పదివేలకు కుదించడం సంబంధిత ఐటిడిఏ అధికారులకు గాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సరైంది కాదని పి డి ఎస్ యు రాష్ట్ర మాజీ సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం అన్నారు.కొత్తగూడలో డైలీ వేజ్, కాంటినెంట్ వర్కర్లు




ఐదు రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఐఎఫ్ టి యు, పి డి ఎస్ యు నాయకులు మంగళవారం సందర్శించి తమ పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఇప్పటికే వారు సమ్మె చేస్తున్న సందర్భంగా విద్యార్థులకు మూడు పూటలా వంటలు వండడానికి వర్కర్స్ నిరాకరించడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, సరైన సమయానికి పాఠశాలకు వెళ్లలేక పోతున్నారని, మరుగుదొడ్లు శుభ్రంగా చేసేవారు లేక విద్యార్థులు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలను తక్షణమే రిలీజ్ చేసి పాత కలెక్టర్ గెజిట్ ప్రకారం వారికి జీతాలు నెల నెల మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బుర్కా బుచ్చి రాములు, మాజీ జెడ్పిటిసి సువర్ణపాక పుల్లక్క, పి వై ఎల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్, ఐఎఫ్టియు మోటార్స్ వర్కర్ యూనియన్ రాష్ట్ర నాయకులు భూక్యరామ్ సింగ్, వీరారెడ్డి, దినేష్, దనుసరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క రైతుకు యూరియా అందేవిధంగా చూడాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మరిపెడ,సెప్టెంబర్16,(ప్రభాతవార్త:

మండలంలోని ప్రతి ఒక్క రైతుకు యూరియా అందేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం మరిపెడ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా అమ్మకాల రిజిస్టర్ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అదేవిధంగా మండలంలోని గిరిపురంలో ఉన్న కేజీబీవి వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి డైనింగ్‌హాల్, స్టోర్‌గది, కిచెన్‌షెడ్, పరిసరాలను పరిశీలించారు. షెడ్యూల్ ప్రకారం మెనూ పాటించాలన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించాలని, ప్రతి సెబ్జెక్టుపై డిజిటల్ తరగతులు, క్రీడా సాంస్కృతిక విభాగాల్లో శిక్షణ అందించాలన్నారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, ఏడిఏ విజయ్‌చందర్, తహశీల్దారు కృష్ణవేణి తదితరులు ఉన్నారు.



## మూలమలుపులపై చెట్ల పొదల తొలగింపు

కేసముద్రం, సెప్టెంబర్ 16, (ప్రభాతవా

మండలంలోని తాళ్ళపూసపల్లి కల్వల గ్రామం మధ్య గల రహదారి మూలమలుపుల వద్ద ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్న చెట్ల పొదలను,చెట్ల కొమ్మలను మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. కేసముద్రం నుంచి కల్వల మీదుగా మహబూబాబాద్ వెళ్ళే రోడ్డుకు అనేక మూల మలుపులు ఉన్నాయని, ఇటీవల వర్షాలకు ఏపుగా పెరిగి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ముళ్ళపొదలను ఎస్పీ ఆదేశాల మేరకు తొలగించినట్లు సిఐ సర్వయ్య తెలిపారు. ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.




## కృత్యాధార బోధనపై అంగన్వాడీలకు తర్పీదు

గూడూరు, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త

పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటల ద్వారా, కృత్యాధార సాధనాల ద్వారా అక్షర జ్ఞానం కలిగించేందుకు అంగన్వాడీ టీచర్లకు తర్పీదునిస్తున్నారు.



పోషన్ బీ-పడాయి బీ కార్యక్రమంలో భాగంగా గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన 204 మంది అంగన్వాడీ టీచర్లకు మండలంలోని భూపతిపేట రైతువేదికలో రెండు రోజులుగా శిక్షణ ఇస్తున్నారు. నృత్య రూపంలో రైమ్స్ చెప్పడం, శరీర భాగాల గురించి చెప్పడం, స్థానికంగా లభించే పనికిరాని వస్తువులతో బొమ్మలు తయారు చేసి చూపించడం వంటి అంశాలపై రెండవ రోజు తర్పీదునిచ్చినట్లు సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ తెలిపారు. పోషణ, ఇసిసిఇ, టిఎల్ఎం, గ్రోత్ మానిటరింగ్ వంటి అంశాలపై ప్రదర్శనలు, రోల్‌ప్లేలు చేయించినట్లు తెలిపారు. శిక్షణా శిబిరంలో ఎసిడిపిఓతో పాటు సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## నేటి నుండి ఎస్‌జిఎఫ్ క్రీడాకారుల ఎంపిక

గూడూరు, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త

ఈనెల 17 నుండి రెండు రోజుల పాటు గూడూరులో స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నట్లు ఎమ్మీఓ రవికుమార్ తెలిపారు. అండర్-14, అండర్-17 విభాగంలో బాలురు, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో మండల స్థాయి ఎంపికలు జరుగుతాయని తెలిపారు. క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని, ఎస్‌జిఎఫ్ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన విద్యార్థులను ఈ క్రీడలకు పంపించేందుకు సంబంధిత పాఠశాలల హెచ్‌ఎంలు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## పి ఎం జె జె బి వై స్కీం చెక్కు అందజేత

కేసముద్రం,సెప్టెంబర్ 16, (ప్రభాత వా

మండలంలోని అర్పణపల్లి గ్రామానికి చెందిన యూనియన్ బ్యాంక్



ఖాతాదారురాలు బబ్బురు యాకలక్ష్మీ ౹ ఇటీవల మృతి చెందగా కేంద్ర ప్రభుత్వ పి ఎం జె జె బి వై స్కీమ్ క్రింద రూ. 2 లక్షల చెక్కును బ్యాంక్ అధికారులు అందజేశారు. ఈ క్లైమ్ మొత్తం రూ. 2 లక్షలను ఖాతాదారు నామినీ అయిన బబ్బురు రవి కి యూనియన్ బ్యాంక్ మేనేజర్ మంగళవారం అందజేశారు. తమ బ్యాంకు ఖాతాదారులందరూ పి ఎం జె జె వై, పి ఎం ఎస్ బి వై,స్కీమ్ లు నమోదు చేసుకోవాలని తద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని అన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకారమందిస్తాం

గూడూరు, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారమందిస్తామని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ అన్నారు. ఆ పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు



నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఎస్ మల్లయ్య ఇటీవల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన నేపథ్యంలో ఆయనను అభినందిస్తూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సతీష్ మాట్లాడారు. హెచ్‌ఎం అంకితభావంతో అందిస్తున్న సేవల వల్ల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. ఇందుకొరకు ఉపాధ్యాయులను మరింత ప్రోత్సహించే దిశగా పాఠశాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో రూ.20 వేలు అందజేయడమే కాకుండా ఈసారి తన స్వంత డబ్బులు వెచ్చించి పాఠశాల భవనానికి పేయింటింగ్ వేయించినట్లు తెలిపారు. ఇకముందు కూడా పాఠశాల అవసరాలు తీర్చేందుకు తాను ముందుంటానన్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మల్లయ్యను శాలువా, జ్ఞాపికతో సత్కరించి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, ఆరెం వీరస్వామి, సమ్మెట శ్రీనివాస్, భూపతి శ్రీను, బత్తుల రామన్న, ప్రభాకర్, క్రాంతి, గణేష్, లోకేష్ పాల్గొన్నారు.


## మృతి చెందిన రైతుల కుటుంబాలకు పరామర్శ

గూడూరు, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త

యూరియా కూపన్ల కోసం ద్విచక్రవాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన రైతులు బానోతు లాల్య, దారావత్ వీరన్న కుటుంబ సభ్యులను గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్‌ల ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాల వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. ఆయా కుటుంబాల వారికి ఆర్థికసాయమందించారు. దామరవంచ శివారు లక్ష్మీతండాకు చెందిన వాంకుడోతు బిక్కు ఇటీవల ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించారు. చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు ఎదునూరు వెంకటేశ్వర్లు తల్లి లచ్చమ్మ మంగళవారం మృతి చెందగా ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఇటీవల మృతి చెందిన యాకుబ్‌పాషా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు ఎండి యాకుబ్‌పాషా, మాధవపెద్ది అమరేందర్‌రెడ్డి, కన్నబోయిన వెంకన్న, పెసరి శివ, హెచ్చు శివకృష్ణ, మండల మల్లేష్, కట్ల విష్ణు, భిక్షపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రజాకార్ల ఆగడాలకు ఎదురొడ్డి నిలిచిన బొందయ్య



-నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం జరిగింది. ఈ పోరాటంలో బూర్జువ భూస్వామ్య పెత్తందారులకు తొత్తులుగా వ్యవహరించిన రజాకార్ల ఆగడాలను ఆ రోజుల్లో ఎంతో మంది యోధులు అడ్డుకట్ట వేశారు. అలాంటి యోధులలో చెప్పుకోదగ్గ వాడు కుమ్మరికుంట్ల(చొక్కం) బొందయ్య 1947కు పూర్వం నైజాం నవాబుల అరాచకాలను తిప్పికొట్టడం కోసం నర్సంపేట ప్రాంతంలో స్వర్గీయ మద్దికాయల ఓంకార్ కత్తి మల్లయ్య, పోతరాజు కట్టయ్యలాంటి ఉద్యమకారులు ఉన్నారు. ఓంకార్ సమకాలికుడే ఈ బొందయ్య, వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన చొక్కం బొందయ్య నిరుపేద కుటుంబంలో జన్మించాడు. ఆనాటి రజాకార్ల అకృత్యాలను తన కళ్లతో చూస్తూ ఓర్చుకోలేక తిరుగుబాటు చేశాడు. ఈ క్రమంలో ఆయన సమకాలికులైన తోటకూరి కనకయ్య, తోటకూరి బక్కయ్య, కత్తి సాంబయ్య, బాషబోయిన నర్సయ్య, తోటకూరి బాలరాజులతో కలిసి ప్రతిఘటించేందుకు పూనుకున్నాడు. ఈ క్రమంలో నైజాం నవాబ్ సైన్యాన్ని ఎదురించేంత శక్తి యుక్తులు లేకపోవడంతో రహస్య జీవితంలోకి అడుగుపెట్టి నల్లగొండ జిల్లా ప్రాంతానికి చెందిన ఓ దళ నాయకుడి ఆధ్వర్యంలో చొక్కం బొందయ్య, ఉపదళ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టి రామరాజు అనే మారు పేరుతో తుపాకి చేతపట్టి నిరంకుశ పాలకులను గడ గడలాడించాడు. నర్సంపేట ప్రాంతంలోని పాఖాల జిల్లాలోని పరకాల ప్రాంతాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో తమ కార్యకలాపాలను విస్తృతం చేసి పోరాటాలు నిర్వహించారు. ఈ ప్రాంతంలో నిరుపేదలకు అండగా నిలబడి లక్షల ఎకరాల వ్యవసాయ భూములను పేదలకు పంచిపెట్టాడు. ఈ క్రమంలో బొందయ్య సహచరులైన కనుకయ్య, బక్కయ్య, సాంబయ్య నర్సయ్య, బాలరాజులను నిజాం మూకలు మట్టుపెట్టాయి. ఈ క్రమంలోనే బొందయ్య తుపాకి చేతపట్టి గుర్రంపై తిమ్మంపేట గ్రామంలో ఆడపడుచులను భయభ్రాంతులకు గురిచేసే కర్ణపు దొరను కాల్చి చంపినట్లు గ్రామస్తులు తెలిపారు. బొందయ్యను ఆదర్శంగా తీసుకొని తిమ్మంపేట గ్రామంలో ప్రజలంతా రజాకారులను ఎదురించే వారు. ఈ క్రమంలో గ్రామంలోకి కొత్తవ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వాలని ప్రజలంతా అనుకొని ఇందుకోసం గ్రామ మధ్యలో ఉన్న ఎత్తైన బురుజుపై రోజుకొకరు కావల ఉండి గ్రామంలోకి ఎవరైనా చొరబడితే వెంటనే సమాచారాన్ని అందించేవారు. ఇలా తిమ్మంపేట గ్రామం ఆనాడు రజాకారులకు వ్యతిరేకంగా తిరుబాటు చేసిన గ్రామంగా పేరుపొందిందింది. అనంతరం బొందయ్య ప్రాణాలతో బయటపడి జన జీవన స్రవంతిలో కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేశాడు. సిపిఎం పార్టీ ఎదుగుదల కోసం ఓకార్‌తో కలిసి పనిచేశాడు. ఇలాంటి బొందయ్యకు ఆరుగురు సంతానం అయినప్పటికి ప్రజా క్షేమమే ధ్యేయంగా పనిచేశాడు. నెలలు గడుస్తున్న కొద్ది బొందయ్య కుటుంబం ఆర్థిక పరిస్థితులతో తళ్లడిల్లుతున్న క్రమంలో సిపిఎం పార్టీ బొందయ్య కూతుళ్లకు పెళ్లిల్లు చేసింది. బ్రతుకు దెరువు కోసం బొందయ్య కుటుంబాన్ని నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి గ్రామానికి పంపి అక్కడ ఒక్క పిండిగిర్ని(మిల్లు) ఏర్పాటు చేయగా బొందయ్య కొంత కాలం అక్కడ జీవించాడు. అనంతరం నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో సైతం పిండి గిర్నిపెట్టి జీవనం కొనసాగించాడు. అందుకే ఈయనను గిర్నిబొందయ్య అని పిలిచేవారు. ఇలా సంచార జీవనం ఎంత కాలం గడుపుతామనే ఆలోచనతో బొందయ్య తన స్వగ్రామమైన తిమ్మంపేటలో స్థిర నివాసం ఉండాలని నిశ్చయించుకున్నాడు. . పెద్ద కుమారుడైన గణపతి తండ్రి నుంచి కమ్యూనిస్టు బావాలను పునికి పుచ్చుకొని ఆయన కూడా సిపిఎం పార్టీలో పనిచేసి ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలను బలోపేతం చేశాడు. ఈ క్రమంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు ఈ ప్రాంతంలో పచ్చగడ్డి వేస్తే బగ్గుమనేది. ఎక్కడ చూసిన రాజకీయ కొట్లాటలు హత్యలు జరిగేవి. డివిజన్‌లోని చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి దాడి కేసులో గణపతిని టార్గెట్ చేసిన పోలీసులు అతని కోసం గాలించారు. ఈ క్రమంలో బొందయ్య కుటుంబం కొద్ది రోజులు తలదాచుకోవడానికి నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి తరళివెళ్లింది. అక్కడ కూడా కొన్ని రోజులు జీవనం కొనసాగించారు. ఇలా రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి జైలు జీవితం గడిపిన బొందయ్యను చూడటానికి ఆ కాలంలో హైదరాబాద్‌కు చెందిన పది మంది ప్రముఖులు తిమ్మంపేటకు వచ్చి బొందయ్యను కలిసి ఆయన ఉద్యమ నేపథ్యాన్ని తెలుసుకున్నారు. తిమ్మంపేటలో ఉన్న బొందయ్య ప్రజలలో విప్లవ భావాలను పెంపొందించడం కోసం నాటకాలు, బుర్ర కథలను సైతం చెప్పించేవాడు. ఇందుకోసం మూడు చెక్కలపల్లి గ్రామానికి చెందిన సోమన్న అనే వ్యక్తిని తీసుకొచ్చి బుర్ర కథలు చెప్పించేవాడు. ఇలా ప్రజల కోసం త్యాగం చేసిన ఆ కుటుంబాన్ని సిపిఎం పార్టీ అండగా ఉండే తప్పా పాలకులు ఏమాత్రం సహకరించలేదు. ఈ క్రమంలో గణపతి సిపిఎం పార్టీ నుంచి ఎంసిపిఐయు పార్టీలో చేరి ఓంకార్‌తో పనిచేస్తూ ఆ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తున్న క్రమంలో 1996వ సంవత్సరంలో నక్సలైట్లు గణపతిని గ్రామంలో హత్య చేశారు. కొడుకు పోయిన మనోవేదనతో బొందయ్య 2013లో మరణించాడు. ఇక ఆ కుటుంబానికి బొందయ్య చిన్న కుమారుడైన వెంకటేశ్వర్లు పెద్ద దిక్కయ్యాడు. తల్లి అక్కలకు అన్న కుటుంబానికి అండగా నిలిచి ఆదుకునేందుకు ఎంతో కృషి చేశాడు. గణపతికి ఇద్దరు ఆడ పిల్లలు ఒక కొడుకు కాగా ప్రస్తుతం వీరికి వివాహాలు కూడా అయ్యాయి. నక్సల్స్ బాధితుల పథకం క్రింద ప్రభుత్వం గణపతి కొడుకు రణధీర్‌కు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాల్సి ఉన్నప్పటికి పాలకులు ఎవరు పట్టించుకోలేదు. ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా ఎంతో ధైర్య సాహసాలతో రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి కమ్యూనిస్టులకు కంచుకోటగా నిలిచిన తిమ్మంపేట గ్రామం జిల్లాలోనే పేరుపొందిందిగా చెప్పుకోవచ్చు.



# మతమార్పిడీ కేంద్రాలుగా క్రైస్తవ మిషనరీ విద్యాలయాలు

- ప్రలోభపెడుతున్న విద్యాలయాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
- చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌కు వినతి
- వీహెచ్‌పీ జిల్లా నిర్వాహకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



చిన్నారుల పసిమనసుల్లో మతమార్పిడీ విష బీజాలు నాటుతున్న క్రైస్తవ మిషనరీ విద్యాలయాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లా నిర్వాహకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ జిల్లా విద్యాశాఖాధికారి, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌ను కోరారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌ను కలిసి జనగామనగరంలోని పలు క్రైస్తవ మిషనరీ స్కూళ్లల్లో జరుగుతున్న మతమార్పిడీ ప్రయత్నాల గురించి వివరంగా తెలియజేశారు. పలు పాఠశాలల్లో ఉదయం ప్రార్థనలో జాతీయ గీతం, దేశభక్తి గేయాలతో పాటుగా క్రీస్తు స్తోత్రాలను చదివిస్తున్నారని, అనంతరం ఆమెన్అని, ప్రెయిస్ థ లార్డ్, హల్లేలూయా వంటి పదాలు పలికిస్తున్నారని, అంతటితో ఆగకుండా పిల్లలు బైబిల్ చదవాలని, చర్చ్‌లకు వెళ్లాలని ప్రలోభాలకు గురిచేస్తున్నారని, హిందూ చిన్నారులు బొట్టు పెట్టుకోకూడదని, దేవాలయాలకు వెళ్లకూడదని బోధిస్తున్నారని తెలియజేశారు. విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయత, సౌభాతృత్వం, సేవాతత్వం బోధించాల్సిన విద్యాలయాలు క్రైస్తవ మతమార్పిడీలకు కేంద్రాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిరుప్రాయంలో మతకల్మషాలను నూరిపోయడం వల్ల సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావలసిన నవతరం మత మార్పిడీకి గురై, దేశద్రోహులుగా, సమాజ విచ్ఛిన్నకర శక్తులుగా మారే అవకాశం ఉంటుందని, సమాజ భవిష్యత్తు కాపాడంలో భాగంగా ఇటువంటి విద్యాలయాలపై తక్షణమే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన పింకేష్ కుమార్ ఈ విషయంపై పరిశీలించి తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని, పాఠశాలల్లో మత సంబంధ బోధనలు చేయడం నేరమని తెలియజేశారు. వెంటనే పరిశీలనకై సంబంధిత అధికారులకు సైతం ఉత్తర్వులు జారీచేశారు. అనంతరం కార్యాలయం బయట విశ్వహిందూ పరిషత్ సభ్యులు జాతీయ నినాదాలు చేస్తూ హిందూ చిన్నారులే లక్ష్యంగా ఇటువంటి మతమార్పిడులకు పాల్పడుతున్న విద్యాలయాల విధానాలపై సహించబోమని, క్రైస్తవ ప్రార్థనల్లో కేవలం క్రైస్తవులు మాత్రమే ఉండాలి తప్పా హిందువులను బలవంతం చేయకూడదని హెచ్చరించారు. తల్లిదండ్రులు ఇప్పటికైనా మేల్కోవాలని ఇటువంటి మిషనరీ స్కూల్లకు తమ పిల్లలను దూరంగా ఉంచాలని, క్రైస్తవ ప్రార్థనల్లో మన పిల్లలు పాల్గొనకుండా మతమార్పిడీ వైపు చూడకుండా జాగ్రత్త వహించాలని, క్రైస్తవ బోధనలపై తల్లిదండ్రులే తిరిగి ప్రశ్నించాలని, నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షుడు అంబటి బాలరాజు, కోశాధికారి కుందారపు బైరునాథ్, జిల్లా కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్, హిందు సంఘ నాయకులు ఉల్లెంగులరాజు, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మధు, రమేష్, సంపత్, రణధీర్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత

జనగామ టౌన్, సెప్టెంబరు 16 ప్రభాతవార్త :



పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత అని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా మంగళవారం డీసీపీ బి.రాజా మహేంద్రనాయక్, ఆర్డీవోలు, డీహెచ్‌ఓలు, పర్యావరణ పరిరక్షణ బ్రాండ్ అంబాసిడర్ గౌసియా బేగం, ఇంచార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ తోకలిసి ఓజోన్ దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకోసం వాతావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని తెలియచేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా క్లోరో ఫ్లోరో కార్బన్లు (సీఎఫ్‌సీఎస్) వంటి రసాయనాలు ఫ్రిజ్‌లు, ఎయిర్ కండీషనర్లు, ఏరోసాల్స్ ద్వారా వాతావరణంలోకి వెళ్లి ఓజోన్ పొరను దెబ్బతీస్తాయని వివరించారు. అందువల్ల సీఎఫ్‌సీల వినియోగాన్ని తగ్గించడం, వాటిస్థానంలో పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను వాడడం అత్యంత అవసరమని సూచించారు. ప్రతీఒక్కరూ తమ వంతుగా పాటించాల్సిన పద్ధతుల గురించి ప్రస్తావించారు. సీఎఫ్‌సీ లను విడుదల చేసే పరికరాలపట్ల అవగాహన కలిగి ఉండి, వాటి వినియోగాన్ని తగ్గించడాన్ని బాధ్యత గా స్వీకరించాలని ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ పట్ల తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. జనగామ జిల్లా లోని పాఠశాలలు, ర్యాలీ, వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విద్యార్థులకు ఓజోన్ పొర ప్రాముఖ్యత పట్ల అవగాహన కల్పించారు. ముందుగా పర్యావరణ పరిరక్షణకు జిల్లా పర్యావరణ పరిరక్షణకు బ్రాండ్ అంబాసిడర్‌గా జీసీడీవో గౌసియాబేగంను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర హరితదళ డైరెక్టర్ డబ్ల్యూసీ ప్రసన్నకుమార్ నియమకపత్రాన్ని జారిచేయడాన్ని స్వాగతిస్తు ఇంచార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ గౌసియా బేగంను అభినందించారు.

## థౌసండ్ పిల్లర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్ వైద్యం రాజగోపాల్ కి ఘన సన్మానం

ప్రభాతవార్త సుబేదారి




:హనుమకొండ శాంపేటలోని థౌసండ్ పిల్లర్స్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారు ఈ సందర్భంగా థౌసండ్ పిల్లర్స్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ( డిఈ) వైద్యం రాజగోపాల్ ని లైన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ చొప్పరి సోమయ్య, పాము శ్రీనివాస్, వెంకటేశ్వర్లు రవికుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ల్లా క్రీడాధికారి అశోక్ కుమార్ కు అభినందనల



ప్రభాతవార్త సుబేదారి:

మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు హాజరుకానున్న హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, అభినందించారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో గుగులోతు అశోక్ కుమార్ ను వారు అభినందించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, విసి అండ్ ఎండి సోనీ బాలాదేవి మాట్లాడుతూ అశోక్ కుమార్ అంతర్జాతీయ సెమినార్ పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో సాట్ కు పేరు తీసుకోవాలని ఆకాంక్షి ంచారు.సాట్ డిడి చంద్రారెడ్డి, రవీందర్ , సిబ్బంది తదితరులు అభినందనీయమని తెలిపారు.

## ఉనికిచర్లలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల స్వచ్ఛభారత్

ధర్మసాగర్ సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)




:ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల గ్రామంలో పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) యూనిట్ 1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా నాలుగవ రోజు తేది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉదయం ఉనికిచర్ల గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.మధ్యాహ్నం ప్రత్యేక ఉపన్యాసంలో భాగంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. ఏ. విజయ్ కుమార్ కెరీర్ గైడెన్స్ వ్యక్తిత్వ వికాసంపై ఉపన్యాసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో కృషిచేసి విజయం సాధించాలని జీవితంలో సానుకూల దృక్పథంతో ముందుకెళ్లాలని యువతకున్న ఎన్నో ఉపాధి ఉద్యోగ అవకాశాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి ఇ కవిత, రామా రత్నమాల డా వి మమత డా యం. అరుణ డా. పి అరుణ డా. బి. మాధవి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చంద్రమోహన్

హసన్ పర్తి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త.

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి భగీరథ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కందుకూరి చంద్రమోహన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వాకర్స్ సభ్యులు తెలిపారు. గత కమిటీ కాలపరిమితి ముగియడంతో మంగళవారం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఇతర కమిటీ సభ్యులుగా, ప్రధాన కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చిలగాని మోహన్, మేకల సునీల్ ,కార్యదర్శిలుగా ఇనుగాల పెద్దిరెడ్డి, గౌరిశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా చింతల విశ్వేశ్వర్, గౌరవ అధ్యక్షులుగా మండల బిక్షపతి, పోతరాజు సారంగపాణి, గౌరవ సలహాదారులుగా ఏ.తిరుపతి రెడ్డి, పాపిశెట్టి కోటిలింగంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ, వాకర్స్ అందరూకలసి శ్రమదానం చేసి కట్టపైన పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించారుఈ కార్యక్రమములో నూతన కమిటీతోపాటు 40 మంది వాకర్స్ పాలుగొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

పరకాల సెప్టెంబర్ 16( ప్రభాత వార్త

)మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్ యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పరకాల ఇందిరా మహిళా డైరీ దామెర, ఆత్మకూరు, నడికూడ,పరకాల మండలాల గ్రామస్థాయి, ప్రాదేశిక స్థాయి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలకు అవగాహన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...డైరీ ఆవశ్యకత, నిర్మాణం యజమాని బాధ్యతలు పాల ఉత్పత్తి,పాల మార్కెటింగ్ పై అవగాహన కల్పించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రాథమిక సొసైటీలో డైరీ పట్ల అవగాహన ఉండాలని తెలిపారు. డైరీ ఏర్పాటుకు రాష్ట్ర, యంత్రాంగ కృషి ఎంతో ఉందన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించిన ఆడబిడ్డల రుణం తీర్చుకునేందుకు ఈ డైరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకుందాం అని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు.ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.సమాజానికి ఆరోగ్యపరమైన జీవితాన్ని అందించడమే పరకాల ఇందిరా మహిళా డైరీ ఒక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల సెప్టెంబర్ 16 (ప్రభాత వార్త)ఆర్టీసీ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్టిసి ఎండి సర్జనార్, వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను ఆదేశాల మేరకు పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాసంలో యాత్ర దానం కూడా పత్రికను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రాదానం' అనే వినూత్న కార్యక్రమానికి టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టిందన్నారు.వ్యక్తుల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలు, తదితర ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా వారికి టీజీఎస్ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తుందన్నారు.సాంస్కృతిక విలువల పరిరక్షణతో పాటు సమాజానికి ఇచ్చే మానవత్వపు బహుమతి. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, నిరుపేద విద్యార్థులను విహారయాత్రలకు తీసుకెళ్లడం ద్వారా వారికి జీవితంలో మరపురాని అనుభూతి కలుగుతుందని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సాంస్కృతిక అవగాహనను కలిగిస్తుందని, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, సంస్థలు, ఎన్జీవోలు యాత్రాదానాన్ని వినియోగించుకోవాలి అని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ రుక్మిణి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

పరకాల సెప్టెంబర్ 16 (ప్రభాత వార్త)



పరకాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనుల పురోగతి పై సమీక్షి ంచారు.నాణ్యత ప్రమాణాలు పాటించి, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, కళాశాల పూర్తి అయితే పరకాల, పరిసర ప్రాంతాల విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సదుపాయాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఆయాశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫిజియోథెరపిస్ట్ జిల్లా కన్వీనర్ గా డాక్టర్. సాదు రోహిత్

పరకాల,సెప్టెంబర్16 (ప్రభాత వార్త)



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ వరంగల్ జిల్లా కన్వీనర్ గా డాక్టర్. రోహిత్ సాదు ను ఎన్నుకున్నట్లు డాక్టర్. పూర్ణ చం దశేఖర్ అధికారికంగా మం గళవారం ప్రకటించారు.ఎన్నిక కు ముఖ్య అతిథుతిగా దక్షి ణ జోన్ సిఈసి డాక్టర్ అంజని కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పూర్ణచంద్రశేఖర్,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ గా ఎన్నికైన డాక్టర్ రోహిత్ సాదుకి, కమిటీ సభ్యులకు శాలువతో సన్మానం చేశారు. అనంతరం డాక్టర్ రోహిత్ సాదు మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు, విధులు సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన డాక్టర్లకు, సహచరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రందీర్ మడిశెట్టి, సామ్రాట్, రామకృష్ణ నగేష్ బాబు, రాకేష్ మేకల, గంప శ్రీనాథ్, వెంకటేశ్వరరావు, హరీష్, వెంకన్న, ప్రవళిక,ఇమ్మడి మోనిక, కిరణ్, శేఖర్ వంశీధర్, ఉమాశంకర్ వాసిర్ నిఖిల, మధు గౌడ్, సాయికుమార్, బాలక్రిష్ణ, ప్రీతి, కళ్యాణ్, షాజియా పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగారక్తదానం చేయండి,

(సెప్టెంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:కోటి రతనాల వీణ నా తెలంగాణ, నేడు తెలంగాణ విమోచన దినోత్సవం, విశ్వకర్మ జయంతి, మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా వరంగల్ హనుమకొండ కాజీపేట వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాలలో యువకులు, ఆసక్తి కలవారు శిబిరాలకు వెళ్లి రక్తదానం చేయాలని, అలా చేస్తే ఒక వ్యక్తి ముగ్గురు ప్రాణాలు కాపాడిన వారు అవుతారని ఆర్య సమాజ కార్యకర్త, బ్లడ్ డొనేషన్ మోటివేటర్, ఇప్పటివరకు 133 సార్లు రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన బ్లడ్ డొనేటర్, మోటివేటర్, ఆర్య సమాజ కార్యకర్త తోట రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. జిల్లాలోని యం జి యం హాస్పిటల్, రెడ్ క్రాస్ సొసైటీ, మరియు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాల్లో రక్తానందించి ప్రాణాలు కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వరంగల్ ఆర్య సమాజం నుండి నేడు ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు ద్విచక్ర వాహనాలతో వెంకట రామా టాకీస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఆసక్తి కలవారు ఈ ర్యాలీలో పాల్గొనాలని అన్నారు.